RNI.No. APTEL/2014/57702 | Estd.: 2000 | www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 || సంచిక : 288 || గుంటూరు || మంగళవారం, ఏప్రిల్ 15, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12



### ఇంట్లోనే విద్యుదుత్పత్తి చేసే దిశగా

## ప్రభుత్వం చర్యలు

అమరావతి ఏప్రిల్ 14 : ఇంట్లోనే విద్యుదుత్పత్తి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరు జిల్లా పొన్నెకల్లులో చంద్రబాబు పర్యటించారు. పి4 కార్యక్రమాల లబ్ధిదారులతో సిఎం సమావేశం జరిపారు. పొన్నెకల్లులో ప్రజల ఆదాయం పెరిగేందుకు కార్యాచరణ సిద్ధం అని చెప్పారు. 369 పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 11 మంది వచ్చారని, పేద కుటుంబాలు ఎదిగే వరకు మార్గదర్శులు చేయూత ఇవ్వాలని కోరారు. పి4 కార్యక్రమం విజన్ 2047 సాధనకు ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఏదైనా నిర్మించడం చాలా కష్టం.. ధ్వంసం చేయడం సులభం అన్నారు. పింక్ డైమండ్ మా ఇంట్లో ఉందని, కోడికత్తి డ్రామా ఆడారని విమర్శించారు. వివేకాను చంపినట్లు చెప్పారని, అవన్నీ అబద్ధాలని తేలిందన్నారు.ఇప్పుడు తిరుమల గోశాలలో ఆవుల మృతిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల వెంకటేశ్వర స్వామి మా ఇంటి దేవుడని పేర్కొన్నారు. అక్కడ ఎలాంటి తప్పు జరగరాదనేది మా లక్ష్యమని, వెంకన్నను వ్యతిరేకంగా చేసిన వారే తప్పుడు ప్రచార్ చేస్తున్నారని చంద్రబాబు ఆరోపణలు చేశారు.

# ఏపీలో కొత్త పథకం..

# విద్యార్ధులకు శుభవార్త చెప్పిన చంద్రబాబు..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. యువత, విద్యార్థులకు ఉపయోగపడేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని ప్రకటించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో చంద్రబాబు పర్యటించారు. పొన్నెకల్లులో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని తిరిగి ప్రారంభించనున్నట్లు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్న చంద్రబాబు నాయుడు.. దళితులకు 200 యూనిట్ల వరకూ విద్యుత్ ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని తిరిగి అమలు చేయనున్నట్లు ప్రకటించారు. విదేశీ విద్యా దీవెన కోసం గతంలో టీడీపీ ప్రభుత్వం రూ.467 కోట్లు ఖర్చు చేసిందన్న చంద్రబాబు.. అప్పుడు ఈ పథకం ద్వారా 7 వేల మంది విద్యార్థులు లబ్ధి పొందారన్నారు. వైసీపీ హయాంలో కేవలం 437 మందికి మాత్రమే అవకాశం దక్కిందని వివరించారు.

చంద్రబాబు ఆరోగ్య పాఠాలు..


అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకం విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే విద్యార్థుల కోసం ఈ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చింది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, విదేశీ విద్యాధారణ పేరుతో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకాలు అమలయ్యాయి. విదేశాల్లో ఉన్నత చదువులు చదువాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఈ పథకం కింద ఆర్థిక సాయం అందించేవారు. అయితే 2019 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం ఓడిపోవటంతో ఈ పథకాల అమలు ఆగిపోయింది. 2019 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నవరత్నాలకు ప్రాధాన్యత ఇవ్వటంతో అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకం అమలు ఆగిపోయింది. అయితే 2022లో అప్పటి సీం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. మరోసారి ఈ పథకాన్ని పునఃప్రారంభించారు.యితే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన అని





కాకుండా జగనన్న విదేశీ విద్యాదీవెన అంటూ పేరు మార్చి ఈ పథకం అమలు చేశారు. దీంతో అప్పట్లో కొన్నివర్గాల నుంచి నిరసనలు కూడా వ్యక్తమయ్యాయి. అయితే 2024 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి.. పలు సంక్షేమ పథకాల పేర్లను మార్చిన సంగతి తెలిసిందే. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, జగనన్న విద్యాదీవెన. జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన వంటి పేర్లను మార్చింది. గతంలో తాము అమలు చేసిన ప్రభుత్వ పథకాలలో కొన్నింటిని తిరిగి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకం తిరిగి అమలు చేయనున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

## గోశాలలో నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించిన వైసిపి గవర్నమెంట్



అమరావతి ఏప్రిల్ మ 14 : గత ప్రభుత్వంలో గోశాలలో నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారని టిటిడి ఈవో శ్యామలరావు ఆరోపణలు చేశారు. గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని అన్నారు. తిరుపతి ఎస్వీ గోశాలలో ఆవుల మృతిపై టిటిడి ఈవో మీడియా సమావేశం జరిపారు. పురుగులు పట్టేసి.. వినియోగించుకోలేని నీళ్లు గోవులకు పట్టిస్తారా?అని ప్రశ్నించారు. విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించని పరిస్థితి నెలకొందని చెప్పారు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా!అని అన్నారు. గోశాల ఆవరణలో చెల్లా చెదురుగా మెడిసిన్స్ పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సిఎం చంద్రబాబును కలిశానని తెలియజేశారు. టిటిడిలో వ్యవస్థలు పాడయ్యాయని..వాటిని సరిచేయాలని సిఎం చెప్పారని తెలిపారు. పదినెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టామని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా మౌలిక వసతులు మెరుగుపరిచామని వెల్లడించారు. టిటిడి ఐటీ విభాగంలో ఉన్నత స్థాయి అధికారి నియామకంలో నిబంధన గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. జిఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఐటి విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయని, ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవలు టికెట్ పొందారని పేర్కొన్నారు.

ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఈవో శ్యామల రావు స్పష్టం చేశారు.

# ఏపీకి కొత్తగా అతిపెద్ద ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్.

- ఏపీలో కొత్తగా అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం
- ఏకంగా 4వేల ఎకరాలు సేకరించే పనిలో సర్కార్
- ఎయిర్‌పోర్టును భారీగా ప్లాన్ చేస్తున్న ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి కోసం రెండో దశ భూసమీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం రాజధానిలో భూమికి సంబంధించి.. వివిధ అవసరాలకు పోగా రెండు వేల ఎకరాలే ఉంటుందట.. అదే సమయంలో భూముల కోసం వివిధ సంస్థల నుంచి వినతులు వస్తుండటంతో రెండో దశ భూ సమీకరణపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అమరావతిలోని మరికొన్ని గ్రామాల రైతులు భూ సమీకరణలో భూములిచ్చేందుకు ఆసక్తిగా ఉండటంతో భూసమీకరణ ప్రారంభించేందుకు సీఆర్డీఏ సిద్ధమవుతోందని చెబుతున్నారు. రెండో దశలో మరో 30వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించాలని భావిస్తున్నారట.అమరావతిలో ప్లాన్ చేయబోతున్న అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకే సుమారు 4 వేల ఎకరాలు కావాలని అంచనా వేస్తోందట ప్రభుత్వం. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు టీఈఎఫ్ఆర్ (సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక) రూపొందించేందుకు ఏపీఏడీసీ (ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ) ఇప్పటికే టెండర్లు పిలిచిందని చెబుతున్నారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఎంఆర్‌వో సదుపాయం (నిర్వహణ, మరమ్మతులు, ఓవర్‌హాలింగ్), శిక్షణ కేంద్రాలతో సమీకృతంగా ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. అయితే ఈ అంతర్జాతీయ విమానాశ్రయానికి దాదాపు 4 వేల ఎకరాలు కావాలని అంచనా వేస్తుండగా.. ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఒక ప్రముఖ సంస్థ ఇప్పటికే ఆసక్తికనబరిచినట్లు తెలుస్తోంది.రాజధాని అమరావతి నిర్మాణానికి మరిన్ని భూములు అవసరం అవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూ సమీకరణ విధానంలో భూములు ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటంతో భూసమీకరణ కోసం ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు ఎక్కువమంది రైతులు ముందుకొచ్చిన గ్రామాలతో మొదలుపెట్టి, దశలవారీగా భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పలు సంస్థలు రాజధానిలో భూములు కావాలని కోరుతుండటంతో పాటుగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల కార్యాలయాలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు కూడా భూములు అవసరం ఉంది అంటోంది ప్రభుత్వం.

అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ షురూ

అలాగే భవిష్యత్తులో అమరావతి, విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తెనాలి ప్రాంతాలను కలిపి మెగాసిటీగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వం భావిస్తోంది. అలాగే అమరావతికి ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటుగా అవుటర్ రింగ్ రోడ్డును కూడా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో రాజధానిలో భూముల కోసం డిమాండ్ పెరుగుతోంది అంటున్నారు. అమరావతి చుట్టుపక్కల పెద్దగా ప్రభుత్వ భూములు లేవు అంటున్నారు.. అలాగే భూముల కోసం డిమాండ్‌లు పెరుగుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే సమీకరణలో భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా రైతులు ముందుకొస్తుండటంతో ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తోంది.

ఏపీ ప్రభుత్వం అమరావతిని 'స్వయం అభివృద్ధి' ప్రాజెక్టుగా ప్రకటించిన సంగతి కూడా తెలిసిందే.




## కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ రియాక్షన్ ఇదే



న్యూఢిల్లీ: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల గురించి గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ భూములను అన్యాక్రాంతం చేయవద్దని విద్యార్థులతో పాటు విపక్షలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం మాత్రం ఆ భూములు తమవే అని చెబుతోంది.అయితే ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. బిజెపి ప్రభుత్వం చెత్త నుంచి కూడా పనులు చేయాలని చూస్తుంటే.. కాంగ్రెస్ సర్కారు మాత్రం అడవులను నాశనం చేస్తోందని ఆయన అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని.. అడవులపై బుల్డోజర్లు నడపడంలో తెలంగాణ సర్కారు బిజీగా ఉందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అడవులను కాపాడుతుంటే.. కాంగ్రెస్ సర్కారు అడవులను నాశనం చేస్తోందని మండిపడ్డారు.

తెలంగాణతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సర్కారులపై కూడా ప్రధాని తనదైన శైలీలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ప్రజలకు నమ్మక ద్రోహం జరుగుతోందని ఆయన అన్నారు. హిమాచల్‌లో అభివృద్ధికి కుంటుపడిందని.. కర్ణాటక ప్రభుత్వం అవినీతిలో నెంబర్.1లో ఉందని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ.. బిజెపి ముందుకు వెళ్తోందని ఆయన పేర్కొన్నారు.



### అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకం

అమరావతి: అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని..సమానత్వం, సాధికారతను అందించారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పించారు. తమ పాలనలో అంబేద్కర్ ఆశయాలతో ముందడుగు వేశామన్నారు. అణగారిన వర్గాలకు గౌరవం, న్యాయం కోసం ఎప్పుడూ పనిచేస్తామని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జగన్ పేర్కొన్నారు.

## లా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా మహేశ్వరి?



న్యూఢిల్లీ ఏప్రిల్, 14 : సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి దినేశ్ మహేశ్వరి లా కమిషన్‌కు సారథ్యం వహించవచ్చునని తెలుస్తుంది . 23వ లా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా మహేశ్వరి నియామకంపై లాంఛనంగా ఒక నోటిఫికేషన్ ఈ వారంలో జారీ కావచ్చునని ఆ వర్గాలు తెలిపాయి. 23వ లా కమిషన్‌ను మూడు సంవత్సరాల వ్యవధి కోసం నిరుడు సెప్టెంబర్ 2న ఏర్పాటు చేశారు. సుప్రీం కోర్టు,హైకోర్టు న్యాయమూర్తులను కమిషన్ ఛైర్‌పర్సన్‌గా, కమిషన్ సభ్యులుగా నియమించేందుకు ఒక నిబంధన ఉన్నప్పటికీ సాధారణంగా సర్వోన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తును, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులను ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంటారు.

కమిషన్ పరిశీలనాంశాల ప్రకారం, ఉమ్మడి శిక్షా స్మృతి (యుసిసి)ని దేశంలో ప్రవేశపెట్టవచ్చా అనేది పరిశీలించే బాధ్యతను కూడా కమిషన్‌కు అప్పగించారు. జస్టిస్ (రిటైర్డ్ మహేశ్వరి 2019 జనవరిలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసి 2023 మే 14న పదవీ విరమణ చేశారు. ఆయన 2004 రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఆయనను 2014 జూలైలో అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేశారు. మహేశ్వరి 2016 ఫిబ్రవరిలో మేఘాలయ హైకోర్టుకు 2018 ఫిబ్రవరిలో కర్నాటక హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు.

### వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం : ఫరూక్ అబ్దుల్లా

శ్రీనగర్ : ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఈ విషయంపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధం. ఈ విషయం సుప్రీంకోర్టులో ఉన్నందున దీనిపై చర్చకు అనుమతించకూడదని స్పీకర్ మంచి నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాం. సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత మనం దీని గురించి మాట్లాడవచ్చు. ఇక్కడ ప్రతిపక్షం వ్యతిరేకించడానికి మాత్రమే విమర్శిస్తోంది. ఇది ఆరోగ్యకరమైన విమర్శ కాదు' అని ఆయన అన్నారు.

# సంపాదకీయం

## బిల్లుల అంశంపై 'సుప్రీం' కీలక తీర్పు

తమిళనాడు శాసనసభ పంపిన పది బిల్లులను ఎలాంటి కారణం లేకుండా మూడేళ్లపాటు తమిళనాడు గవర్నర్ తన వద్దనే అట్టే పెట్టుకోవడంపై ఇటీవల సుప్రీం కోర్టు తీవ్రంగా మందలించిన సంగతి తెలిసిందే. గవర్నర్‌కు తన రాజ్యాంగ పరిధి, బాధ్యతలు ఎంతవరకో గుర్తు చేసింది. ఈసారి గవర్నర్లు రాష్ట్రపతి పరిశీలన కోసం పంపే బిల్లులపై సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ముఖ్యంగా గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గడువు నిర్దేశిస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం ఇదే తొలిసారి. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి 2020 నుంచి పెండింగ్‌లో ఉంచారు. ఈ బిల్లుల్లో యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ల నియామకం, ఖైదీల ముందస్తు విడుదల, పబ్లిక్ సర్వెంట్స్‌పై ప్రాసిక్యూషన్ వంటి కీలకమైన బిల్లులున్నాయి. వీటిని మూడేళ్లుగా తొక్కిపెట్టి 2023లో రాష్ట్రపతి పరిశీలనకు పంపడం వివాదాస్పదమైంది. ఇలా తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని ఇటీవలనే సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహామేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంచాలనుకుంటే దానికి గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని స్పష్టం చేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఒకవేళ మంత్రి మండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని ఆపాలనుకుంటే మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపించాలని సూచించింది. తమిళనాడు గవర్నర్ రవి చట్టవిరుద్ధంగా వ్యవహరించడం వల్ల సుప్రీం కోర్టు తన అసాధారణ అధికారాలు (ఆర్టికల్ 142) ఉపయోగించి, ఈ బిల్లులను శాసనసభ మళ్లీ పంపిన తేదీ నాటికి గవర్నర్ అంగీకరించినట్టు డీమ్డ్ అసెంట్‌గా ప్రకటించింది. గవర్నర్ ఈ గడువును పాటించని పక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రిమండలి సలహా సూచనల మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలియజేసింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది. ఇదే విధంగా ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి పరిశీలనకోసం గవర్నర్లు పంపే బిల్లులను మూడు నెలలకు మించి ఉంచకూడదని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకవేళ జాప్యం జరిగితే దానికి కారణాలను రాష్ట్రాలకు రాష్ట్రపతి భవన్ వివరించాల్సి ఉంటుందని తెలియజేసింది. ఒకవేళ నిర్ణీత సమయంలోనూ రాష్ట్రపతి నుంచి సరైన స్పందన లేకుంటే మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని రాష్ట్రాలకు సుప్రీం కోర్టు సూచించింది. మాండమస్ రిట్ అంటే ఒక కోర్టు నుండి ప్రభుత్వ అధికారి లేదా సంస్థకు జారీ చేసే ఆజ్ఞాపన. దానిద్వారా ఆ అధికారి లేదా సంస్థ తన చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించాలని కోర్టు ద్వారా ఆదేశించడం. గవర్నర్లు రాష్ట్రపతి బిల్లులను అనవసరంగా ఆలస్యం చేయడం వల్ల రాష్ట్రాల శాసనసభల హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఎన్నికైన శాసనసభలు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబిస్తాయి. గవర్నర్ లేదా రాష్ట్రపతి అనవసర జోక్యం దీన్ని దెబ్బతీస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఆర్టికల్ 201లో నిర్దేశిత గడువు లేని లోటును సరిచేస్తూ సర్కారియా కమిషన్ (1983), పుంఛి కమిషన్ (2007) సిఫార్సులను ఆధారంగా చేసుకుని సుప్రీం కోర్టు మూడు నెలల గడువు విధించడం గమనార్హం. ఒకవేళ బిల్లు గాని రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీం కోర్టును సంప్రదించడానికి రాష్ట్రపతికి అవకాశం ఉందని సూచించింది. రాష్ట్రపతి వద్ద రాష్ట్రాల బిల్లులు పెండింగ్‌లో ఉండిపోవడం, తీవ్ర జాప్యం జరగడంతో సంబంధిత రాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. రాష్ట్రాలు కూడా తాము శాసనసభల్లో బిల్లులను ప్రవేశపెట్టేముందు రాజ్యాంగపరమైన ప్రయోజనాలకు సంబంధించిన ఆయా అంశాలపై రాష్ట్రపతి ఆమోదం ఎంత అవసరమో కేంద్ర ప్రభుత్వంతో చర్చించడం అవసరమని సుప్రీం కోర్టు ధర్మాసనం సిఫార్సు చేసింది. అదే విధంగా రాష్ట్రాలు పంపిన బిల్లుల విషయంలో వేగంగా రాష్ట్రపతి నుంచి ఆమోదం పొందేలా కేంద్రం కూడా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి ఆచరణాత్మక సమన్వయం వల్ల కేంద్రంరాష్ట్రాల మధ్య ప్రారంభంలో ఘర్షణ తలెత్తకుండా భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకుండా సానుకూల పరిస్థితి ఏర్పడుతుందని సూచించింది. ఫలితంగా ప్రజాసంక్షేమం సిద్ధిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. రాష్ట్రపతి వద్ద తమ బిల్లులు ఆమోదంపొందకుండా విపరీతంగా ఆలస్యమవుతున్నాయని వాదిస్తూ కేరళ తదితర రాష్ట్రాలు సుప్రీం కోర్టును ఆశ్రయించడం పరిపాటిగా వస్తోంది. తాము పంపిన నాలుగు బిల్లులు రాష్ట్రపతి వద్దనే ఉండిపోయాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఇటీవల రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులపై తీసుకునే నిర్ణయాల్లో ఎక్కువ పారదర్శకత, జవాబుదారీతనం తెస్తుందన్న దృఢవిశ్వాసం కలుగుతోంది.

ఈ తీర్పుతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈమేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది.

# జ్యోతిర్లింగం, శక్తి పీఠం దివ్యక్షేత్రం శ్రీశైలం

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లుతున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది. పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా



సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు. శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీనమైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178–1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారాలలో (ఏరోజు ముందుగా వస్తే ఆ రోజు) కుంభోత్సవం జరుగుతుంది. శ్రీ భ్రమరాంబా అమ్మవారికి సాత్విక బలి సమర్పించేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. భారీగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాశి మొదలైనవి అమ్మవారికి బలిగా సమర్పించడం ఈ ఉత్సవ సంప్రదాయం. ప్రసిద్ధమైన ఈ ఉత్సవాలలో అమ్మవారికి జరిగే కుంభోత్సవంను శ్రీశైలములో నివసించే స్థానికులందరూ ఈ ఉత్సవాన్ని తమ ఊరిపండుగ (క్షేత్ర పండుగ) అని భావిస్తారు. ఆ రోజు దాదాపుగా స్థానికులందరూ అమ్మవారిని విధిగా దర్శించుకుంటారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయమంతా పలురకాల పుష్పాలతో, నిమ్మకాయదండలతో, వేపమండలతో అలకరించబడుతుంది. కుంభోత్సవం నాడు ముందుగా అమ్మవారికి ప్రాత: కాలపూజలు, అర్చకస్వాములు నవావరణ పూజ, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామ, అష్టోత్తరపూజలు, జప పారాయణలను ఏకాంతములో నిర్వహిస్తారు. అర్చకులు తప్ప ఇతరులెవరూ ఈ పూజలను వీక్షించే అవకాశం ఉండదు. కుంభోత్సవం కారణంగా ఆ రోజు తెల్లవారుజామునుండే అమ్మవారి ఆలయ తలుపులు మూసివేయబడి ఉంటాయి. సాయంకాలం సూర్యాస్తమయం అయిన తరువాతనే అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చెంచులుగా పిలువబడే ఇక్కడి స్థానిక గిరిజనులు భ్రమరాంబాదేవిని తమ ఆడపడుచుగా, స్వామివారిని తమ అల్లునిగా భావిస్తారు. అందుకే చెంచులు కుంభోత్సవం తమ ఇంటి పండుగా భావించి, ఆనందోత్సవాలతో ఈ ఉత్సవంలో పాల్గొంటారు. పెద్దసంఖ్యలో గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు అన్నపురాశులను శక్తిస్వరూపిణియైన భ్రమరాంబ దేవికి స్వాతికమైన పద్ధతిలో బలిని సమర్పించడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

అమ్మవారికి కుంభోత్సవం జరుగుతుంటే మరోవైపు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, సర్వదర్శనం నివేదనలు మొదలైనవన్నీ యథావిధిగా జరుపబడతాయి. ఆరోజు స్వామి వారికి ప్రదోషకాలపూజలయ్యాక, పెరుగు కలిపిన అన్నాభిషేకంతో స్వామి వారి మూలమూర్తిని పూర్తిగా కప్పి వేస్తారు. అనంతరం అమ్మవారికి ఉత్తర పూజలు చేసి 9 రకాల పిండివంటలను నివేదించడంతో ఈ ఉత్సవం ముగుస్తుంది.

# గురునానక్ జయంతి



పదిమంది సిక్కు గురువులలో ప్రథములు గురునానక్ దేవ్. నానక్ 1469 ఏప్రిల్ 15న పాకిస్తాన్ లోని ప్రస్తుతం లాహోర్ సమీపంలోని తల్వాండీ గ్రామంలో (నన్కానా సాహిబ్)లో (ఇది అప్పటి ఢిల్లీ సుల్తానేట్ ప్రావిన్స్, ప్రస్తుతం ఈ ప్రదేశం నంకన్ సాహిబ్ అని పిలువ బడుతూ ఇప్పుడు పాకిస్థాన్ లో ఉంది) నానక్ దేవ్ కార్తీక పౌర్ణమి పుణ్య దినాన జన్మించారు. గురునానక్ తల్లిదండ్రులు కళ్యాణ్ చంద్ దాస్ బేడి, వీరిని కళ్యాణ్ దాస్ మెహతా మరియు మాతా త్రిప్తి అని కూడా పిలుస్తారు. హిందూ, ఇస్లామియా మత గ్రంథాలను చదివి, అవగాహన చేసుకుని, రెండు మతాలకు భిన్నమైన సిక్కు మతాన్ని స్థాపించారు. సిక్కు మతం ఏకేశ్వరోపాసక మతం. సిక్కులు ఏక్ ఓంకార్ (ఏకైక దేవుడు)ని విశ్వసిస్తారు. సిక్కుమత స్థాపకులై, ఏకేశ్వరోపాసనను ప్రబోధించి, కుల వ్యవస్థను వ్యతిరేకించారు. నానక్ దేవ్ అనంతరం ఈ గురు పరంపర కొనసాగుతున్నది. ఐదవ గురువు అర్జున్, తమకు ముందు గురువులకు దైవం అనుగ్రహించిన సూక్తులను, బోధనలను సంకలనం చేసి, "గురుగ్రంథ సాహిబ్" పవిత్ర గ్రంథ రూప కల్పన గావించారు. నానక్ తండ్రి కళ్యాణ్ చంద్‌దాస్, కలుమెహతాగా సుపరిచితులై, ప్రభుత్వంలో భూ రెవెన్యూ వ్యవహారాల గుమాస్తాగా పని చేసే హిందూ పట్వారీ. తల్లి మాతా త్రిపుర, అక్క బీబీనాన్కీ. నానక్‌దేవ్ బాల్యం నుండే ప్రశ్నించే, ఆలోచించే తత్వం కలవారు. చిరుప్రాయంలోనే మతపరమైన ఉపనయనం చేసి, జంధ్యం వేయబోగా తిరస్కరించి, అంతకంటే భగవంతుని నిజ నామాన్ని హృదయంలో ధరిస్తామని, భగవన్నామం యజ్ఞోపవీతం నూలుపోగులా తెగిపోవడం, మట్టిలో కలిసి పోవడం ఉండక, అఖండంగా రక్షణ కలిగిస్తుందనీ వాదించారు. అత్యంత చిన్న వయసునుండి అక్క బీబీనాన్కీ, తమ్మునిలో భగవంతుని జ్యోతిని చూడగా, ఈ రహస్యాన్ని ఎవరితోనూ ఆమె పంచుకోలేదు. ఆమె నానక్‌జీ తొలి శిష్యురాలిగా పేరొందారు. బాల్యంలోనే హిందూమతం లోని తాత్వికతకు ఆకర్షితులై, జీవిత రహస్యాల అన్వేషణ కోసం ఇల్లు వదలి పోయారు. ఈ క్రమంలోనే నానక్‌దేవ్ ముఖ్య తాత్వికులైన కబీర్, రవిదాస్‌లను కలుసు కున్నారు. బతాలాకు చెందిన వ్యాపారి మూల్‌చంద్ చోనా కూతురు సులేఖినిని వివాహ మాడారు. శ్రీచంద్, లక్ష్మీదాస్ అనే కుమారులు వారికి కలిగారు. 28ఏళ్ళ వయసులో నానక్ ఒక ఉదయం నది స్నానం, ధ్యానానికి వెళ్ళగా, మూడు రోజులు ఎవరికీ కన్పించలేదు. తిరిగి వచ్చి, దేవుని పవిత్రాత్మను నింపుకున్నాను అని ప్రకటించారు. అనంతరం "హిందువూ లేడు, ముస్లిమూ లేడు" అని మత సామరస్య బోధనలను వ్యాప్తి చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత నాలుగు ప్రధాన దిశల్లో టిబెట్, దక్షిణాసియాలోని పలు ప్రాంతాలు, అరేబియా, మక్కా, బాగ్దాద్, ముల్తాన్ తదితరాలలో ఉదాసీలనే పేరున భగవంతుని సందేశాన్ని ప్రబోధిస్తూ, ప్రయాణాలు సాగించారు. గురునానక్ దేవ్ ప్రకారం సిక్కు మతానికి సంబంధించి మూడు మార్గదర్శక సూత్రాలు ఉన్నాయి. నామ్ జపన (దేవున్ని ఎప్పటికప్పుడు గుర్తు చేసుకోవడం), కిరాత్ కర్ణ (నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటం), వంద్ చకనా (మీతో ఉన్న దానిని ఇతరులతో పంచుకోవడం). ఇతరుల సంపాదనపై ఆధారపడి జీవించకూడదు. నానక్ బోధనలలో...భగవంతుడే అతి ముఖ్యమైన వాడు. దేవుడు ఒక్కడే. ఆకలితో అలమటించే వారికి అన్నం యిచ్చేవారినీ, దుస్తులేని వారికి దానం చేసే వారిని దేవుడు ప్రేమిస్తాడు. అందరూ గొప్ప పుట్టుక కలవారే. అత్యాశను జయించిన వారిని భగవంతుడు ప్రేమిస్తాడు. పవిత్రమైన హృదయంతో అతడిని ధ్యానించడం, అతడిని ప్రశంశించడం అన్నవే ముక్తి మార్గాలు అనేవి ముఖ్యమైనవి. నానక్ జీవిత చరమాంకంలో ఉచిత ప్రసాదం లభించిన కర్తార్‌పూర్‌లో జీవించారు. తాను తీసుకునే ఆహారాన్ని కుల, మత బేధం లేకుండా పంచుకునే వారు. పొలాలలో పని చేసి జీవితం గడిపారు. కొత్త సిక్కు గురువుగా భాయ్ లెహ్నాను ప్రకటించాక సెప్టెంబర్ అక్టోబర్ 22న 1539లో తన 70వ ఏట స్వర్గప్రాప్తి పొందారు.

# సంప్రదాయ కళలను సజీవంగా ఉంచాలి





ప్రపంచ వ్యాప్తంగా కళలను, కళాకారులను గౌరవించడానికి, ప్రజల్లో కళల పట్ల అవగాహన పెంపొందించడానికి ప్రతి ఏటా ఏప్రిల్ 15వ తేదీన ప్రపంచ కళా దినోత్సవం జరుపుకుంటారు. యునెస్కోకు అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ 2012లో ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. ఈ తేదీ ఎంపికకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, కళాకారుడు, ఆవిష్కర్త అయిన లియనార్డో డావించీ జన్మదినం ఇదే. కళ అనేది మానవుడి అంతఃప్రేరణకు ప్రతిరూపం. భావోద్వేగాలను, ఆలోచనలను, విశ్వదృష్టిని వ్యక్తీకరించడానికి ఇది ఓ అద్భుతమైన మాధ్యమం. ప్రతి చలనానికి, ప్రతి సాంస్కృతిక వికాసానికి కళలు మూల స్థంభాలుగా నిలుస్తాయి. చిత్రలేఖనం, కవిత్వం, శిల్పకళ, సంగీతం, నాట్యం, నాటకాలు, సినిమాలు, సాహిత్యం వంటి అనేక రూపాల్లో కళ మన జీవితంలో చొప్పించబడి ఉంది. ఈ దినోత్సవాన్ని జరపడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కళాకారుల కృషిని గుర్తించడం, ప్రజల్లో కళల పట్ల గౌరవాన్ని పెంపొందించడం, యువతలో సృజనాత్మకతను ఉత్తేజితం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయి. కళలు శాంతి, సహనాన్ని, సామరస్యాన్ని పెంపొందించగలవని సందేశాన్ని ఈ సందర్భంగా ప్రపంచానికి అందిస్తున్నారు.

ఈ సందర్భంగా వివిధ దేశాల్లో కళా ప్రదర్శనలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు, లైవ్ ఆర్ట్ డెమోస్, స్కూల్ కళా పోటీలు, పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్టులు నిర్వహించ బడతాయి. ఈ కార్యకమాల ద్వారా కళను సాధారణ ప్రజలకి చేరువ చేస్తారు. అంతేకాక, సామాజిక సమస్యలపై కళల ద్వారా చర్చ జరగడం ద్వారా కళల సామాజిక బాధ్యతను కూడా చాటుతారు. భారతదేశం కళలకు అనాదిగా కాణాచి. ఇక్కడి ప్రతి రాష్ట్రానికి, ప్రతి ప్రాంతానికి ప్రత్యేక కళా సంప్రదాయాలు ఉన్నాయి. భరతనాట్యం, కథక్, కూచిపూడి, మోహినియాటం వంటి నాట్యకళలు, మధుబనీ, కలమ్కారి, వార్లీ, చిరియల్ చిత్ర కళలుబీ అజంతా ఎలోరా లాంటి శిల్పకళా ధృశ్యాలు ు ఇవన్నీ భారత సాంస్కృతిక సంపదకు నిదర్శనాలు. ఇటువంటి రోజుల్లో మన సంప్రదాయ కళలను సజీవంగా ఉంచడం అత్యవసరం. డిజిటల్ యుగంలో కొత్త కళా రూపాలు వెలుగులోకి వస్తున్నాయి. డిజిటల్ పెయింటింగ్స్, 3డి ఆర్ట్, వీడియో ఆర్ట్, కంఫెపోరరీ డాన్స్ వంటి రూపాల్లో నేటి యువత కళలను వ్యక్తీకరిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా వారి ప్రతిభ ప్రపంచం దృష్టికి వస్తోంది. అయితే, ఆధునికతను అంగీకరిస్తూనే సంప్రదాయ కళలను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రపంచ కళా దినోత్సవం ఒక అవకాశం ు మనలోని సృజనాత్మకతను పునరావిష్కరించుకునే, కళల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించే, కళల ద్వారా మానవత్వాన్ని వృద్ధి చేసే అవకాశం. ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో కళను అనుభవించాలి, కళాకారులను ప్రోత్సహించాలి. అదే ఈ దినోత్సవానికి నిగూఢమైన అర్థం.

# తెలంగాణ తొలి శతావధాని శిరశినగల్ కృష్ణమాచార్యులు

తెలంగాణ గర్వించదగిన కవి శిరశినగల్ కృష్ణమాచార్యులు. అభినవ కాళిదాసు, నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండిత రత్న, ఉభయవేదాంత విద్వాన్, ఉభయ వేదాంతాచార్య , కోరుట్ల కృష్ణమాచార్యులు తదితర బిరు దాంకితులు.

కృష్ణమాచార్యులు నిజామాబాద్ జిల్లా లోని మోర్తాడ్ గ్రామంలో 1905, ఆగస్టు 12 వ తేదీ క్రోధి నామ సంవత్సర, శ్రావణ శుక్ల విదియ నాడు రంగమ్మ, వేంకటా చార్య పుణ్య దంపతులకు జన్మించారు. బాల్యంలో పితా మహులైన సింగారాచార్యుల, తండ్రి గారైన వేంకటాచార్యుల వద్ద విద్యను అభ్యసించారు. తరువాత మాతామహులైన గోవిందాచార్యుల వద్ద 1914 నుండి 1921 వరకు ఏడు సంవత్సరాలు కావ్య, నాటక, అలంకార, సాహిత్య గ్రంథాలు, తిరుమంత్రార్థము, శ్రీ వచన భూషణ వ్యాఖ్యానము మొదలైన గ్రంథాలు అధ్యయనం చేశారు. ఆనంతరం వల్లంకొండలో కనకా పురం శ్రీనివాసాచార్యుల వద్ద తర్క ప్రకరణాలు, మోర్తాడులో కందో ఝల వెంకన్న వద్ద సిద్ధాంత భాగము, పిఠాపురంలో గుదిమెళ్ళ రంగాచార్య వద్ద వేదాంతమును అభ్యసించారు. ఆయన 1926 నుండి కోరుట్ల లోని ఉభయవేదాంత సంస్కృత పాఠశాలలో ఉపాధ్యాయులుగా ప్రవేశించి, ధర్మపురి, కరీంనగర్ సంస్కృత పాఠశాలలలో విధులు నిర్వర్తించి, కోరుట్లలో ప్రధానోపా ధ్యాయులుగా పదవీవిరమణ చేశారు. పలువురు విద్యార్థులకు సంస్కృత సాహిత్యం నేర్పించారు. సంస్కృతాంధ్రాలలో 40కి పైగా గ్రంథాలను రచించారు. వీటిలో కావ్యాలు, శతకాలు, సుప్రభాతాలు, స్తుతిగీతాలు, హరికథలు మొదలైనవి ఉన్నాయి కళాశాల అభ్యుదయం, రామానుజ చరితం, చిత్ర ప్రబంధం రత్నమాల (ఖండ కావ్యం) మనస్సందేశ కావ్యము, సంపత్కుమార సంభవ కావ్యము, గాంధీ తాత నీతిశతకము, గీతాచార్య మతప్రభావ శతకము, వెదిర వేంకటేశ్వరస్వామి సుప్రభాతము,



ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సుప్రభాతము, వేణుగోపాలస్వామి సుప్రభాతము, నంబులాద్రి నృసింహస్వామి సుప్రభాతము, పద్మావతీ పరిణయము (హరికథ) రుక్మిణీ కళ్యాణము (హరికథ) ముకుందమాల యామునా చార్యులవారి స్తోత్ర రత్నగీత ములు విశిష్టాద్వైతమత సంగ్రహము వేదార్థ సంగ్రహము (అనువాదం) గురువంశ కావ్యనిధి, స్వీయ కవితాను జీవనం ఆత్మకథ తదితర రచనలు చేశారు. ఆయన కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి తదితర పట్టణాలలో అష్టావ ధానాలు, శతావధానాలు చేశారు. తెలంగాణా ప్రాంతంలో మొట్టమొదటి అవధానిగా కీర్తి గడించారు.

నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండితరత్న, ఉభయ వేదాంత విద్వాన్, ఉభయ వేదాంతాచార్య మొదలైన బిరుదులు పొందారు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు, ఢిల్లీలో జియ్యర్ స్వామి, మొదటి ప్రపంచ తెలుగు మహా సభలలో ముఖ్య మంత్రి జలగం వెంగళరావు ఘనంగా సత్కరించారు. శతావధాని కృష్ణమా చార్యుల రచనలపై పలువురు కాకతీయ, ఉస్మానియా యూని వర్సిటీల్లో పిహెచ్‌డిలు చేశారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారు
సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే
మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి
ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారు
ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి
శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం





నల్గొండ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు, బాధ్యతలను, పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే తాను ఐఏఎస్ కాగలిగానని, అదేవిధంగా భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య, సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను ఈరోజు నుండే అమలులోకి తీసుకురానుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఈ రోజే భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. నిమ్న కులం లో పుట్టి ఎన్నో అవమానాలకు గురై, చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా సమానత్వం కోసం ప్రజాతంత్ర శక్తులందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అని పిలుపునిచ్చారు. మరో శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేశారని, ప్రపంచ మేధావులలో ఆయన ఒకరని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఇన్చార్జి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, బీసీ సంఘ నాయకులు చక్రహరి రామరాజు, ఇతర నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మధిర ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి, కిషోర్, మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ
అణగారిన వర్గాల సంక్షేమం మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర రాష్ట్రానికి అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అన్నారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అయిలూరి సత్యనారాయణ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బానావత్ వెంకట రమణ నాయక్, సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్, గాంధీ పదం అధ్యక్షుడు బోడెపూడి గోపి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, పత్తేపరపు సంగయ్య, బాలు నాయక్, మొండితోక సుధాకర్, యన్నం కోటేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మీ స్వాతి,మెండెం లలిత పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారు నరసింహారావు, కోటా దేవిడ్, కోటా నాగరాజు, ఎర్రగుంట రమేష్, మోదుగు బాబు, మైలవరపు చక్రి, నూరు మొహమ్మద్, బొల్లెపోగు సత్యానందం, కరీముల్లా, గౌసుద్దీన్, జింకల కోటేశ్వరరావు, దూదేకుల జానీ, నకిరికంటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డాక్టర్ కంభంపాటి పుల్లారావు.



నర్సంపేట ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): నర్సంపేట భారతీయ జనతా పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి పుల్లారావు అనంతరం శంషాబాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు విలువైనవి, ఆ విధానంలో నడిచి దేశాన్ని కాపాడుకుందాంమని పిలుపునిచ్చారు. ఆయన సామాజిక సిద్ధాంతం కులతత్వాన్ని, అంటరానితనాన్ని నిర్మూలించ డానికి , షెడ్యూల్డ్ కులాల హిందువులకు ఆయన చేసిన సేవ ప్రపంచంలోని పేదలలోకెల్ల పేదలకు చేసిన సేవగా గుర్తించాలని సమాజ కార్యమని,
దేశకార్యమని, మానవాళి కార్యమని అందరూ అర్థం చేసుకోవాలి. ఆయనది హిందూ సమాజ కార్యం ఎలా అవుతుంది? అనే ప్రశ్న తప్పకుండా ఉదయిస్తుంది. ఇస్లాం, క్రైస్తవ మతాలలో కూడా అసమానతలు వున్నాయి. కాని వాటి గురించి ఉద్యమించలేదు. కేవలం హిందూ సమాజంలో వెయ్యి సంవత్సరాల నుండి ఒక జాడ్యంగా పరిణమించిన దురాచారాలను నిర్మూలించడానికి కృషి చేసారంటే హిందూ సమాజానికి మేలు చేయాలనే కదా? బౌద్ధం కూడా హిందూ సమాజంలో ని మూఢనమ్మకాలపై యుద్ధం ప్రకటించి, ప్రజ్ఞ, కరుణ, సమతల నిర్మాణానికే అంతేగాని హిందూ మతాన్ని సమూలంగా ధ్వంసం చేయడానికి కాదు కేవలం సంస్కరించడానికే అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడానికి వెనక ఎవరెవరు వున్నారో చదివితే ఆశ్చర్యం, ఆనందం కలిగిస్తుంది. రాజ్యాంగ సభ్యునిగా, వివిధ ఉప సమితుల సభ్యునిగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మనదేశం ఇంకా లాభపడాలంటే, జులై 14 నుండి మొదలయ్యే రాజ్యాంగ సభలో అంబేద్కర్ వుండవలసిందేనని, ఆ విషయంలో నేను ఎంతో ఆసక్తి తో వున్నానని డా. రాజేంద్ర ప్రసాద్, అప్పటి ముంబాయి ముఖ్య మంత్రి బిజి ఖేర్ కి ఉత్తరం వ్రాసారు. అలాగే అంబేద్కర్ ఎంపిక విషయం, సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యక్షంగా బిజి ఖేర్ తో మాట్లాడారు. ఆ విధంగా 1947 జులై లా సభలో ప్రవేశించారు. 1947 లో దేశ విభజన కారణంగా వారు అప్పటికే ఎన్నికైన పశ్చిమ బెంగాల్ లోని ఒక భాగం పాకిస్తాన్ లో కలవడం తో సభలో సభ్యత్వం కోల్పోయారు. ఆ తరువాత సర్దార్ వల్లభాయ్ పటేల్, రాజేంద్ర ప్రసాద్ చొరవ తో సభలో ప్రవేశించి డ్రాఫ్టింగ్ కమిటీ కి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇందులో 7 గురు సభ్యులున్నా , ప్రధాన పాత్ర మాత్రం అంబేద్కర్ పోషించారు. సాంఘిక, రాజకీయ ప్రజాస్వామ్యం లేకుండా జాతీయ భావన రాదని, ఒకే సంస్కృతి ని అనుసరిస్తూ నే, భారతీయులందరికి సమాన భాగస్వామ్యం వుండాలని, సమాన సంబంధాలు వుండాలని, సమాన ఆశా ఆకాంక్షలు వుండాలని వారు వందల సంవత్సరాల పాటు సామాజికంగా వెనుకబడిన వర్గాల కు రిజర్వేషన్ కల్పించి, జాతీయ జీవన స్రవంతిలో కలిపే పనిని విజయ వంతంగా చేశారు. కుల, మత కలహాలతో సతమతమవుతూ, వందల సంఖ్యలో వున్న చిన్నచిన్న రాజ్యాలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యంగా భారత ప్రభుత్వం లో కలిపితే, అంబేద్కర్ సాహసంగా ఎన్నో విషయాలు అధ్యయనం చేసి, రాష్ట్రాలన్నీ కేంద్రం నీడన వుండి, సార్వభౌమత్వానికి రాజ్యాంగ బద్ధతను కల్పించారు. భారత రాజ్యాంగ నిర్మాణానికి అంబేద్కర్ ని ఎన్నుకోగానే, 'ఇప్పుడు నేను ఎస్ సి వర్గాలకు మాత్రమే నాయకున్ని కాదని, సంపూర్ణ భారత సమాజం గురించి ఆలోచించ వలసునవాడిగా భావించి, ఆ మనో భూమికతో వ్యవహరించారు. అంబేద్కర్ కి ఆ పేరును పెట్టింది ఒక బ్రాహ్మణుడు చదివించింది ఒక బ్రాహ్మణుడు. ఆయన విదేశాలకు వేళ్ళడానికి ఆర్థిక సహాయం చేసింది బ్రాహ్మణుడు. ఆయన పెళ్లి చేసుకుంది బ్రాహ్మణ మహిళను ఆయనను రాజ్యసభకు పంపింది జనతా పార్టీ, ఆయన కు భారతరత్న ఇవ్వాలని ప్రపోజల్ చేసింది భారతీయ జనతా పార్టీ ఆయనకు పార్లమెంటు లో విగ్రహం పెట్టింది భారతీయ జనతా పార్టీ అని వివరించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాంలి

## అంబేద్కర్ స్ఫూర్తితో గ్రంథాలయాలు, క్రీడల అభివృద్ధికి కృషి

## మంత్రి జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) అంబేద్కర్ లాంటి మహనీయుల చరిత్ర, వారి రచనలు, సిద్ధాంతాలు, ఆశయాల గురించి తెలిపే గ్రంథాల కోసం ప్రతీ గ్రామానికి లక్ష రూపాయల చొప్పున నిధులు కేటాయిస్తానని హామీనించిన మంత్రిరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘన నివాళులు అర్పించారు. కొల్లాపూర్ పట్టణం, పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం, చిన్నంబావి మండల కేంద్రంతో పాటు చిన్న దగడగ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను మంత్ర జూపల్లి స్మరించుకున్నారు.బోధించు సమీకరించు పోరాడు' సిద్ధాంతాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అనేక గ్రంథాలను అధ్యయనం చేసి, అధ్యయనం నుంచే ఆచరణ మొదలవ్వాలని సూచించారన్నారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని, అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు.అంబేద్కర్ సూచించిన మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలిపారు. అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని.. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. రూ. 5 కోట్ల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 2 కోట్లను గ్రంథాలయాలు, క్రీడల అభివృద్ధికి కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామనీకి లక్ష రూపాయల చొప్పున గ్రంథాలయాల అభివృద్ధికి మొత్తం రూ. 1 కోటి, అదే విధంగా ప్రతీ గ్రామానికి లక్ష రూపాయల క్రీడల అభివృద్ధికి మొత్తం రూ. 1 కోటి కేటాయించనున్నట్లు వెల్లడించారు. మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను తెలిపే పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## మడుపల్లి గోపాల్ రావు

## సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి



మధిర ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మధిర అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ భారతదేశ సమైక్యత సమగ్రత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ను ఆర్ఎస్ఎస్ బిజెపి నిర్వీర్యం చేస్తూన్నయని అన్నారు. రాజ్యాంగంలోని మౌలిక స్వరూపాలైన లౌకిక స్వభావం సామ్యవాదం ఫెడరల్ విధానాని రద్దు చేసే కుట్ర చేస్తుందని అన్నారు. అంబేద్కర్ గారి స్ఫూర్తితోకాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి పాపినేని రామ నరసయ్య తేలప్రోలు రాధాకృష్ణ పెంటి వెంకట్రావు తలుపుల సాంబయ్య వాసిరెడ్డి సుందరయ్య, వెంకట్రావు, షేక్ సుకూర్, సిద్ధ సాహెబ్ తదితరులు పూలమాలలు వేసిన నివాళులర్పించారు.

# రాజ్యాంగ శిల్పి డా.అంబేద్కర్ సేవలు వెలకట్టలేనివి

## : డా.రామనాథం ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్



మధిర ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) డా.అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన తెలుగుదేశం శ్రేణులు అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనం కోసం డా.భీమ్ రావ్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేసారని, ప్రస్తుతం హరిజన గిరిజన వర్గాలు రాజ్యాధికారంలో మరియు విద్యా ఉపాధి రంగాల్లో గణనీయంగా అభివృద్ధి సాధించారంటే అది అంబేద్కర్ అవిశ్రాంత పోరాటం వల్లనే సాధ్యమైందని, ఖమ్మం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కొనియాడారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఈరోజు మధిర అంబేద్కర్ సర్కిల్ లో వున్న అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ రామనాథం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అతి పెద్ద భారత ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగ రూపకర్తగా,అన్ని వర్గాల వారి ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రయోజనాలను కాపాడటంలో ఆయన చేసిన కృషిని డా.రామనాథం శ్లాఘించారు. ఆయన స్ఫూర్తితోనే స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు వెనుకబడిన తరగతుల వారికి, స్త్రీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ తెలుగుదేశం పార్టీ బాధ్యులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, ఐటిడిపి రాష్ట్ర మాజీ నాయకులు వేమూరి సునీల్ , మధిర రూరల్ మండల బాధ్యులు మార్నీడి పుల్లారావు, టిడిపి సీనియర్ నాయకులు గద్దల ప్రకాశరావు, పార్టీ మహిళా విభాగం బాధ్యులు మేడిపల్లి రాణి, కోనేరు రాణి, వాసిరెడ్డి ఈశ్వరరావు, స్వామి, నాగులంచ శ్రీనివాసరావు, చట్టు వెంకటేశ్వర్లు, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణమే అంబేద్కర్ ధ్యేయం

## : చిలువేరు సాంబశివరావు జిల్లా బిజెపి కార్యదర్శి



మధిర ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మధిర అసెంబ్లీ మున్సిపాలిటీలో బీజేపీ పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో జరిగినవి. బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో అందరు నడవాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతీ కోసం , సమ సమాజానిర్మాణం కోసం పాటుపడిన గొప్ప నాయకులు అంబేద్కర్ అని అన్నారు. గతంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వటానికి కృషి చేసిన ఘనత బీజేపీ పార్టీది అని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం లో అంబేద్కర్ చదువుకున్న నాటినుండి నాడయాడిన పంచ ప్రదేశాలను ప్రజలు సందర్శించి వారిని స్మరించుకొనే విధంగా ఘననీయమైన ఏర్పాట్లు భారతీయ జనతాపార్టీ చేసినదన్నారు. పార్లమెంట్ లో ఎన్నడూ లేని విధంగా అంబేద్కర్ విజయాలు వారి ఆశయాలు నాయకులు కు తెలియాలని విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికీ అరుదైన గౌరవం ఇచ్చినది బీజేపీ మాత్రమే అన్నారు.ఆయన రాజ్యాంగ విధానాలు మరియు ఆయన స్ఫూర్తితో భారత ప్రధాని నరేంద్రమోడీ నేర్చుత్వంలో విప్లవత్మకమైన మార్పులు, అన్నీ రంగాలలో అభివృద్ధి పథంలోపరుగులు తీస్తున్నదని, ఈరోజు ప్రపంచ దేశాలలో భారత్ ను మొదటి స్తానంలో, వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నది అని అన్నారు. అంబేద్కర్ అడుగుజాడలలో ప్రతిఒక్కరు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, జిల్లా మన్కిబాద్ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు పగడాల నాగేంద్రబాబు, బియ్యవరపు రామకృష్ణ, పట్టణ నాయకులుబొడ్డు మాదవసాయి,చాట్ల సందీప్,మైనారిటీ మోర్చా ఎండి గౌసిద్దీన్,కొండూరు ఆనందరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మరికల్ ధన్వాడ మండల ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): కేంద్రాలలో మరియు వివిధ గ్రామాలలో నిర్వహించారు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసిన వ్యక్తిని అంటరానితనాన్ని ఉండకూడదని మానవులంతా । మానవులంతా సమానమని మొదటి న్యాయవాది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజకీయ సమానత్వ ప్రతి ఒక్కరు పాటించాలని కుల మతాల భేదాలు అంటరానితనాలు సమాజంలో ఉండకూడదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనిల్ కుమార్ సింధూజ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామస్వామి వెంకటయ్య బాలరాజ్ చెన్నయ్య శివకుమార్ కోతి కిష్టయ్య గుర్రం రాజు చింతలపూడి నరసింహులు లు జడల బాలరాజ్ కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి సూర్యమోహన్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి భరత్ అనిల్ కుమార్ తో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



నకిరేకల్, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి ):భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డా.బి.ర్.అంబేద్కర్‌లి గారి 134 వ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నిర్వహించిన జయంతి ఉత్సవంలో పాల్గొని డా లి.బి.ర్.అంబేద్కర్ గారిలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్‌నాయకులు మాజీ జెడ్పిటిసి పెండం సదానందం రాచకొండ వెంకన్న కౌన్సిలర్ పల్లె విజయ్ గుర్రం గణేష్ రావిరాల మల్లయ్య అమీర్ పాష గుడు గుంట్ల సైదులు జనార్ధన్ సామ శ్రీనివాస్ రెడ్డి ఆరుట్ల శ్రవణ్ రామకృష్ణ కళ్యాణ్ కరుణాకర్ రెడ్డి యాదగిరి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి**



నడికూడ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దూరిశెట్టి చంద్రమౌళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతూ మానవ సమాజం కోసం రాజ్యాంగం రచించిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, మండల బిఆర్ ఎస్ వి అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



కాసిపేట ఏప్రిల్ 14 (వుదయం విలేకరి) కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఏ లక్ష్మీనారాయణ తిరుపతి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ 53వ డివిజన్ ఎమ్మార్పీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, చిన్నతనం నుంచి అనేక అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శనం చేశారని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలనే లక్ష్యంతో దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. దేశంలో వివిధ మతాలను వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల కారణం రాజ్యాంగం అన్నారు.అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగం మార్చాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి నేడు రాజ్యాంగం కృషి చేస్తుందన్నారు. డా బి ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అంబేద్కర్ మనందరి వాడని, సమ సమాజానిర్మానానికి రాజ్యాంగం కృషి చేస్తుందని,ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన కల్పించిన హక్కుల ద్వారానే నేడు దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. 53 డివిజన్ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలలో గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలి -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి..
- రామేశ్వరంబండ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ
- అతి త్వరలో సొంత నిధులతో అంబేద్కర్ భవన నిర్మాణం..



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు 50% రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో.. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు.. 20 లక్షల రూపాయల సొంత నిధులచే అంబేద్కర్ భవనం నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల తాను లండన్ వెళ్లినప్పుడు అంబేద్కర్ విద్యను అభ్యసించిన కళాశాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ధరణి అంతి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం, అర్జున్, కిరణ్, రమేష్, దానయ్య, నవీన్, సర్దార్, సాయిలు, రాములు, లోకేష్, దశరథ్, యాదమ్మ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను హరిస్తున్న పాలకులు!

- మనువాదుల అంతానికి అంబేద్కరిస్టులు, మార్క్సిస్టులు ఏకమవ్వాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,బహుజనులు ముందుకు సాగాలన్నారు. రానున్న రోజులలో మనువాదుల అంతానికి అంబేద్కరిస్టులు, మార్క్సిస్టులు కలిసి ముందుకు సాగాలని కోరారు. లాల్ జెండాలు ఎత్తుకొని అంతరాలు లేని నవ సమాజ నిర్మాణానికి ఉద్యమించాలని అన్నారు.

దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగం మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తూ మనువాదాన్ని పరిపాలనలో బలవంతంగా చొప్పిస్తూ లౌకిక దేశాన్ని మనువాద దేశంగా మార్చే కుట్రలకు దిగుతున్నదని అన్నారు. రిజర్వేషన్ల ను ఎత్తివేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇలాంటి వినాశకర విధానాలను విడనాడి లౌకిక పరిరక్షణకై పాటుపడాలని, లేనిచో ఐక్య ఉద్యమాలతోనే తిప్పికొడతామని హెచ్చరించారు.

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్నాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్, నాయకులు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్, కండె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బార్ అసోసియేషన్ సభ్యులు.



నర్సంపేట ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని నర్సంపేట కోర్టు లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోటురి రవి, సీనియర్ న్యాయవాదులు షైక్ రహిముద్దీన్, పుట్టపాక రవి, ఠాకూర్ సునీత, అంబటి రాజ్ కుమార్, జన్ను మహేందర్, నాగుల రమేష్, ముద్దెరబోయిన రాజేందర్, కందకట్ల వీరేష్, మాంకలి ప్రభాకర్, అడ్వకేట్ క్లర్క్ దుడేల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.



నర్సంపేట ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): నర్సంపేట లోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ యు స్ ఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ పి డి స్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి. ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతంసిద్దు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలకు నేటికీ అందడం లేదని దేశంలో పేదరికం పెరుగుతుందన్నారు. దళిత కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ ప్రపంచ మేధావిగా చరిత్ర నవ సమాజ నిర్మాణం కొరకు కుల మతం భేదాలు లేకుండా పవిత్రమైన ఓటు హక్కు కల్పించిన గొప్ప మేధావి అని అన్నారు. దేశంలో చిన్న రాష్ట్రాలుగా ఏర్పడితే దేశ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లను కల్పించి వారి భవిష్యత్తుకు పునాదులు వేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలనిర్మాణం కొరకు, సాధనం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు గణపతి, వెంకటేష్, శాంతి, ప్రియాంక. సంధ్య .ఝాన్సీ. రాధిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి**

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్పీ**

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) భారత రత్న బాబా సాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చడమేనని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. సోమవారం డా. బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అందరికీ న్యాయం చేయాలని అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని, ఇటీవలే నిర్వహించిన కుల గణన నిర్వహించారని, అలాగే అంబేద్కర్ నాలెడ్జి సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు తాము రాజకీయ పదవులను అనుభవిస్తున్నామని ఆమె చెప్పారు. నియోజక వర్గంలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కులాంతర వివాహం చేసుకున్న ఇద్దరు దంపతులకు ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్, సంచిత్ గ్యాంగ్వర్,





జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ సదాశివ రెడ్డి, వైస్ చైర్మన్ కొన%శీ%గేరి హనుమంతు, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీ ఐ శివ శంకర్, దామర గిద్ద విండో చైర్మన్ ఈదప్ప, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమా పతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ ఎం. ఏ. రషీద్,జాన్ సుధాకర్, మాజీ మార్కెట్ చైర్మన్లు బండి వేణు గోపాల్, సరాఫ్ నాగరాజు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సలీం, మహేష్, అంబేద్కర్ సంఘ నాయకులు శరణప్ప, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోడియం దినేష్ కుటుంబానికి అండగా నిలిచిన మాజీ జెడ్పిటిసి పైడి



దమ్మపేట, ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): పోడియం దినేష్ కుటుంబాని పరామర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు సహచరులు దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఇటీవల మధ్యకాలంలో ప్రమాదంలో మృతి చెందిన సీతారాంపురం పంచాయతీ ధర్మ నగర్ కు చెందిన పొడియం దినేష్ కు నలుగురు చిన్నారులు ఉన్నారని తెలుసుకొని భావోద్వేగానికి లోనైనా మాజీ జెడ్పిటిసి సభ్యులు పైడి పైడి వెంకటేశ్వరరావు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూ”/-ల నగదు 50 కిలోల బియ్యం అందజేసి స్థానిక నాయకులను ఆ కుటుంబానికి అండగా ఉండవలసిందిగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో కూజా రవి , మహిళా మండల అధ్యక్షురాలు, పాత్రకేయ మిత్రులు ఉదయ్ కుమార్ , గుంట్రు కృష్ణ యాదవ్(కిట్టు) , తాటి ప్రవీణ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



బెల్లంపల్లి, ఎప్రిల్14 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మని రామ్ సింగ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తాండూరు మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, టిఎన్టియుసి ఉపాధ్యక్షులు గద్దల నారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి చింతల రమేష్, వాడ్ ఇంచార్జ్ గైన తిరుపతి, బొల్లు సత్యనారాయణ, మేకల రాజయ్య, ఎండి అస్గర్ భాష, ఎండి యాసిన్, పాన్ టేల రాములు, బండల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో పలు పార్టీలకు సంబంధించిన నాయకులు కుల సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు దానిలో భాగంగా సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కులమతాలకు,పార్టీలకు అతీతంగా నాయకులు మేధావులు విద్యావంతులు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఉన్న ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ పాటలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వక్తలందరూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అవి సాధించేవరకు ఉద్యమించాలని నేటి యువత అంబేద్కర్ మార్గంలో నడవాలని సూచించారు. మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆధ్యుడుగా నిలిచారని పేర్కొన్నారు. బిసి,ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులంతా సమైక్యత సౌభ్రాతృత్వంతో, భిన్నత్వంలో ఏకత్వంగా మెలగాలని ఐకమత్యంగా ఉండాలని దానికి అనుగుణంగా అంబేద్కర్ ఆశయాలని నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామాబాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు,గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన, బిజెపి మండల నాయకులు ఐలయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం అశోక్ మహాదేవపూర్ మండల మైనార్టీ బ్లాక్ అధ్యక్షులు అస్రారు ఖురేషి,పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత,మండల అధ్యక్షులు ఎల్కటి శరత్, దండ్రు దేవేందర్ ముత్యం దళిత సంఘ నాయకులు మెరుగు పెద్ద సమ్మయ్య దళిత సంఘ సీనియర్ నాయకులుగా నల్లభూగ ధర్మయ్య,నల్లభూగ సమ్మయ్య, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అమీన్ మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ యం ఆర్ పి యస్ టౌన్ అధ్యక్షులు సదానందం లింగాల సాగర్ లింగాల శ్రీకాంత్ చింతకుంట్ల రాము బెల్లంపల్లి జాషువా,సమ్మయ్య మండలంలోని ఉన్న పుర ప్రముఖులు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మేధావులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పేరు చరిత్ర ఉన్నంతకాలం ఉంటుంది



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ పేరు చరిత్ర ఉన్నంతకాలం ఉంటుందని సూరారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు గ్రామస్తులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు అని అన్నారు అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని తెలిపారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందని దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అన్నారు,కుల మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు అని వెల్లడించారు ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మంత్రి తుమ్మలను సన్మానించిన చర్ల సొసైటీ అధ్యక్షులు శివ రామ రాజు



దమ్మపేట, ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండిగులపల్లి లో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన అభివృద్ధి ప్రదాత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్ల మండలం సొసైటీ అధ్యక్షులు శివరామ రాజు, ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఖమ్మం జిల్లా నే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన మంచి మనసున్న మారాజు తుమ్మల నాగేశ్వరరావు సన్మానించడం చాలా ఆనందంగా ఉందని అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చర్ల మండలాలకి చెందిన పలువురు సోమవారం రోజు మంత్రి తుమ్మల ను తన స్వగ్రామంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి తుమ్మల ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో కూడా తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో చర్ల మండల వాసులు మరియు దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, ఎర్రా వసంతం, కాసాని ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

# సొరంగం లో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ,



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి)శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లో ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న సహాయక సిబ్బందికి అవసరమైన ఆక్సిజన్ ను అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థ మరమ్మత్తులు కొనసాగిస్తున్నామని, 5 ఎస్కవేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు నిరంతరం చేపడుతూ కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు తెలియజేశారు.సోమవారం ఎస్ ఎల్ బి సి టన్నెల్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు సలహాలను అందజేసినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, మాట్లాడుతూ.... సహాయక బృందాలు నిర్విరామంగా సేవలందిస్తూ, ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నాయని, సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయనీ, సహాయక సిబ్బంది నిర్విరామంగా తమ సేవలను అందిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. టన్నెల్లోపల అత్యధికంగా ఉన్న మట్టిని ఎస్కవేటర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు, సొరంగంలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందికి అవసరమైన ఆక్సిజన్ అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థను మెరుగుపరుస్తున్నట్లు తెలియజేశారు. సహాయక బృందాలు భద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, హైడ్రాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

## మాల కుల సంఘం నాయకులు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





లక్షెట్టిపేట, ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివృద్ధికి పాటుపడదామని లక్షెట్టిపేట మాల కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లలువేసి నివాళులు అర్పించారు. మాల కుల సంఘం నాయకులు మాట్లాడుతూ... భారతదేశంలో అట్టడుగు వర్గాలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయని అని అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడవాలని సూచిం చారు.అట్టడుగు వర్గాల కోసం అంబేద్కర్ దూరదృష్టితో ఆయా వర్గాలకు న్యాయం చేయాలని రాజ్యాంగంలో వారికి ప్రత్యేకమైన హక్కులను కల్పించారని వారి సేవలను కొనియాడారు.అనంతరం ఎక్సైంజ్ అధికారులకు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని మాల కుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మాల సంఘం అధ్యక్షులు పెండెం రాజన్న, ప్రధాన కార్యదర్శి గరిసే రవీందర్, కోశాధికారి మినుముల వేణు, అధికార ప్రతినిధి మినుముల శాంతి, గౌరవ అధ్యక్షులు గుంపుల మల్లయ్య, ఉపాధ్యక్షులు తొగరు అశోక్, బన్న శ్రీనివాస్, గుంపుల శ్రీనివాస్, పెండెం శాంతయ్య గౌరవ సలహాదారులు తోగరు ప్రభాకర్, సట్ట రాజకుమార్, రాపల్లి కృష్ణ, జక్కుల రాజలింగు, మినుముల శ్రీనివాస్,తోగరు నర్సమ్మ, మేకల శ్రీదేవి, మామిడి రాజేశ్వరి, పత్రి మాధవి, మినుముల సుమతి, కాపిరపు వనజ, పెండెం అండమ్మా, మినుముల శంకరమ్మ, బన్న సుగుణ లు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్



పరకాల, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట యందు అంబేద్కర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, చిన్నతనం నుంచి అనేక అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శనం చేశారని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలనే లక్ష్యంతో దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. దేశంలో వివిధ మతాలను వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల కారణం రాజ్యాంగం అన్నారు.అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగం మార్చాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి నేడు రాజ్యాంగం కృషి చేస్తుందన్నారు. డా బి ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అంబేద్కర్ మనందరి వాడని, సమ సమాజనిర్మానానికి రాజ్యాంగం కృషి చేస్తుందని,ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన కల్పించిన హక్కుల ద్వారానే నేడు దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని తెలిపారు.

రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ సతీష్, సీఐ క్రాంతి కుమార్ మామునూరు సిఐ ఒంటెరు రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు పసుల శ్రీనివాస్, ఒంటెరు కుమారస్వామి, జూపాక నరసయ్య, ఒంటేరు సురేష్, బొచ్చు రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

## మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు,



ఖానాపురం ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎలుకతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభకు మండలంలోని 21 గ్రామ పంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య పిలుపునిచ్చారు. మండలంలోని రంగాపురం, కొత్తూరు, రాగంపేట, మంగళవారిపేట గ్రామాల్లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజితోత్సవ బహిరంగ సభకు సంబంధించిన పలు విషయాలు చర్చించి ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని నాయకులకు కార్యకర్తలు దిశ నిర్దేశ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలపల్లి బాబురావు, జాటోత్ సదర్ లాల్ గ్రామ పార్టీ అధ్యక్షులు బందారపు శ్రీనివాస్, జాటోత్ రమేష్, పైండ్ల యాదగిరి, ఏపూరి వెంకన్న, మాజీ సర్పంచులు భాషబోయిన ఐలయ్య, కందిక నరేష్, లావుడ్య రమేష్, నాయకులు బుస అశోక్, తాళ్లపెల్లి కమలాకర్, డబ్బేట ఉపేందర్, పట్టాపురం రాజ్ కుమార్, పోతురాజు దేవేందర్, తొట్ల వెంకన్న,గొంది నాగేశ్వరరావు, భూసబోయిన రాజు, జలగం బాబు, జేరిపోతుల కుమారస్వామి, రామ్మూర్తి, జాటోతు బాలునాయక్, దుగ్యాల రాజేశ్వరరావు, కొండ శ్రీను, మద్దికాయల శ్రీనివాస్, గొడిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోరుకొన్న బహుజన రాజ్యం కోసం ఏకమవుదాం

## బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి



నల్లబెల్లి, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రజలకిచ్చిన ఓటు ఆయుధంతోటే దళిత బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం లోకి రావాలన్న ఆయన కలలను సాకారం చేయడానికి సామాజిక వర్గ శక్తులు ఏకం కావాలని చింతకింది కుమారస్వామి అన్నారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో దళిత బహుజన సామాజిక సంఘాల నేతలతో కలిసి అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

అనంతరం పరికి కోర్నేలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ తన చిన్న తనంలో కుల వివక్ష ప్రత్యక్షంగా అనుభవించినందునే అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు అందేవిధంగా రాజ్యాంగం రూపొందించడని అంబేద్కర్ ముందుచూపుతో దళిత బహుజనులు ఈనాడు తలెత్తుకొని తిరగగలుగుతున్నారన్నారు. చట్టసభలలో బహుజనుల వాటా సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి ప్రకాష్,బట్టు సాంబయ్య,మాజీ ఎంపీటీసీ జయరావు, బొట్ల ప్రతాప్,ఉడుత రాజేందర్ , మేడిపల్లి రాజు గౌడ్,డాక్టర్ ప్రకాష్,మామిండ్ల అయిలయ్య,బొట్ల పవన్, సద్దాం,హారీష్, బొడిగె సిద్దుతదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్

**పేదల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్‌లి**

**బహుజనులకు హక్కులు సాధించిన మహనీయుడు**

**అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు**

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



లక్షెట్టిపేట ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ వల్లనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని అని పట్టణ అధ్యక్షులు తొగరు రాజు అన్నారు. 134 వ జయంతిని సోమవారం ఊత్కూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం,పలు రాజకీయ పార్టీలు,కుల సంఘాలు,గిరిజన, యూత్ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. జై భీమ్ నినాదాలతో ఉత్కూర్ చౌరస్తా దద్దరిల్లింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు మాట్లాడుతూ.. అంబేద్కర్ అంటే అందరివాడని, ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పించిన మహనీయుడన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ సేవలు మరువలేనివని కొనియాడారు. ఉత్కూర్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. పలువురు ప్రభుత్వ ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం చేశారు. ఇటిక్యాల, శాంతపూర్, ఉత్కూర్ యూత్ ల ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ మీదుగా ఉత్కూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీతో 'జై భీం' అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ యువజన సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఆకెనపల్లి శిల్పతి మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట్ వరకు ప్రజలకు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ చేసిన పాదయాత్ర శాంతపూర్, ఇటిక్యాలలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ఇటిక్యాల కార్యదర్శి అడ్లూరి శివకుమార్, రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, లింగంపల్లి వెంకటేష్, సీనియర్ నాయకులు తొగరు కాంతయ్య, గోల్కొండ సత్తయ్య, భూపెల్లి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు బైరం లింగన్న, గంగారాం, పెట్టెం తిరుపతి, నిమ్మ రత్నాకర్, సత్యం, లక్ష్మణ్, కండె మొగిలి, చెన్న కిరణ్, స్వామి, తిరుపతి, పెట్టెం కొమురయ్య, సప్ప రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి వాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఎమ్మెల్యే వేముల వీరేశం
అణగారిన వరాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్
అంబేద్కర్ జయంతి వేడుకలో ఏమ్మెల్యే వేముల వీరేశం





నకిరేకల్, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి): నకిరేకల్ పట్టణంలో సోమవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలో డప్పులు, కోలాటాలు, భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి, ఎస్సీ వర్గీకరణ జీవో ను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిశేకం నిర్వహించి, సాయిబాబా ఆలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహనీయుల విగ్రహాలకు శంకుస్థాపన చేసి, బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి ఎర్పాటు చేసిన సభలో పాల్గొన్ననకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి అని అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరం దళిత కుటుంబాల్లో సరికొత్త కాంతులు వెలగడం జరిగింది అని ఆయన అన్నారు..దేశ రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన ప్రతిభాశాలి ...దళిత బహుజనుల వికాసానికి బాటలు వేసిన భారత రాజ్యాంగ రూపకర్తప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చెర్మన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, మున్సిపాలిటీ చెర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చెర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, పాక్స్ చెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, ఎమ్ ఆర్ పి స్ నాయకులు మాచర్ల సైదులు,స్థానిక కౌన్సిలర్లు, నియెజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించే రాజ్యాంగం రచించిన మహెూన్నత వ్యక్తి డా. బి.ఆర్. అంబేద్కర్

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మంచిర్యాల జిల్లా ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్యహిత రాజ్యాంగం రూపొందించిన మహెూన్నత వ్యక్తి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల



నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధిత శిలాఫలకాలను రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్ %ు% కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ %ు% కామర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. దేశ ప్రజలు గర్వించేలా భారతరత్నగా అంబేద్కర్ ను గౌరవించుకోవడం జరిగిందని, అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ సాధారణ నిధులు నుండి 72 లక్షల రూపాయల వ్యయంతో మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజల సంక్షేమం కోసం 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను శరవేగంగా చేయడం జరుగుతుందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు 256 కోట్ల రూపాయల వ్యయంతో కార్మల్ పాఠశాల నుండి గోదావరి వరకు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 195 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు భవనాల శాఖ పరిధిలో 4 పనులు, మున్సిపాలిటీ శాఖ నందు 30 కోట్ల రూపాయులు, ఎన్.పి.డి.సి.ఎల్. శాఖ పరిధిలో 32 కోట్ల రూపాయలతో 4 పనులు, పంచాయతీరాజ్ పరిధిలో దాదాపు 17 కోట్ల రూపాయలతో 2 పనులు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. పరిధిలోని 31 పాఠశాలలలో 12 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 13 కోట్ల రూపాయల పనులు, సింగరేణి పరిధిలో 12 కోట్ల రూపాయలతో 2 పనులు కలుపుకొని మొత్తం 22 శిలాఫలకాలు ఆవిష్కరించడం జరిగిందని, మంచిర్యాల అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెరియర్ మిడియా ఇండియా భారతదేశంలో లీడర్‌షిప్ బలోపేతం స్టార్ రష్మిక మందన్నను బ్రాండ్ అంబాసిడర్‌గా నియామకం

గుర్గావ్, 14 ఏప్రిల్, 2025 – భారతీయ ఎయిర్ కండిషనింగ్ పరిశ్రమలో ప్రముఖ పేరు క్యారియర్ మిడియా ఇండియా, హెచ్ వి ఎ సి విభాగంలో తన మిడియా బ్రాండ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా నటి రష్మిక మందన్నను నియమించినట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం పోటీ భారతీయ ఎయిర్ కండిషనింగ్ మార్కెట్లో మిడియా హెచ్ వి ఎ సి స్థానాన్ని బలోపేతం చేయడంతో పాటు, వినియోగదారుల పరిధిని విస్తరించడం, సమగ్ర మార్కెటింగ్ విధానం ద్వారా నిమగ్నతను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. పెరుగుతున్న పట్టణీకరణ, పెరిగిన ఆదాయ స్థాయిల పెరుగుదల శక్తి-సమర్థవంతమైన కూలింగ్ సొల్యూషన్లపై అధిక దృష్టితో భారతీయ ఎయిర్ కండిషనింగ్ విభాగం గణనీయమైన వృద్ధిని సాధిస్తున్న సమయంలో ఈ సహకారం వచ్చింది. వచ్చే ఐదేళ్లలో ఈ రంగం ఆరోగ్యకరమైన సి ఎ జి ఆర్ వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, ఇది అంతర్జాతీయ దేశీయ సంస్థల మధ్య పోటీని తీవ్రతరం చేస్తుంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అత్యుత్తమ కూలింగ్ పనితీరుకు పేరుగాంచిన మిడియా హెచ్ వి ఎ సి మార్కెట్ వాటాను చేజిక్కించుకోనుంది. రష్మిక మందన్నతో అనుబంధం ఒక కీలక వ్యత్యాసంగా పనిచేస్తుందని భావిస్తున్నారు, వైవిధ్యమైన వినియోగదారుల బేస్తో బ్రాండ్ మరింతగా కనెక్ట్ కావడానికి సహాయపడుతుంది.

ఈ భాగస్వామ్యం పై క్యారియర్ మిడియా ఇండియా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ మహాజన్ మాట్లాడుతూ, "భారతీయ ఎయిర్ కండిషనింగ్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోంది. రష్మిక మందన్న, తన ఆకర్షణ, సాపేక్షత మరియు విస్తృత ఆకర్షణకు ప్రసిద్ధి చెందింది, మిడియా యొక్క సృజనాత్మకత, అధిక పనితీరు మరియు ఆధునిక జీవనం యొక్క బ్రాండ్ విలువలతో సమర్థవంతంగా అనుసంధానమవుతుంది.

ఈ భాగస్వామ్యం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేసిన రష్మిక మందన్న, "నేటి గృహాలలో స్మార్ట్ సమర్థవంతమైన కూలింగ్ యొక్క ప్రాముఖ్యతను నిజంగా అర్థం చేసుకున్న మిడియాఎయిర్ కండిషనర్స్ బ్రాండ్తో భాగస్వామ్యం కావడం నాకు చాలా సంతోషంగా ఉంది. పె వినియోగదారులతో ఈ విజన్ను పంచుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది."క్యారియర్ మిడియా ఇండియా నేషనల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ దీపేంధర్ రేధు మాట్లాడుతూ, "మేము మా డిస్ట్రిబ్యూషన్ నెట్వర్కును విస్తరిస్తున్నప్పుడు మా వినియోగదారుల పరిధిని బలోపేతం చేస్తున్న కీలక సమయంలో ఈ భాగస్వామ్యం వచ్చింది. రష్మిక మందన్న ఎండార్స్మెంట్ బ్రాండ్ ప్రాధాన్యత విశ్వసనీయతను పెంచుతుంది, ఈ సంవత్సరం మొత్తం భారతదేశాన్ని చేరుకోవడానికి మాకు సహాయపడుతుంది."

క్యారియర్ మిడియా ఇండియా మార్కెటింగ్ హెడ్ అలోక్ కోహ్లీ మాట్లాడుతూ, "నేటి వినియోగదారులు సాంప్రదాయ ప్రకటనలకు అతీతంగా, బ్రాండ్లతో విభిన్న మార్గాల్లో అనుసంధానమవుతున్నారు. టీవీ డిజిటల్ ప్రచారాలతో పాటు, ప్రేక్షకులతో లోతైన సంబంధాన్ని సృష్టించడానికి సోషల్ మీడియా యాక్టివేషన్లు, ఇన్ఫ్లుయెన్సర్ సహకారాలు మరియు ఇంటరాక్టివ్ కంటెంట్ను ఉపయోగిస్తాము. మా ప్రచారం మరింత అద్భుతమైన బ్రాండ్ అనుభవాన్ని నిర్మిస్తుంది. ఈ అసోసియేషన్ ఫలితంగా బ్రాండ్ ఎంగేజ్మెంట్ గణనీయంగా పెరుగుతుందని మేము ఆశిస్తున్నాము

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పలుఅభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే





దమ్మపేట, ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): 3 కోట్ల 94 లక్షలతో దమ్మపేట మండలంలో అభివృద్ధి పనులకుశ్రీకారండాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మొండివర్రె నాగుపల్లి నాచారం గణేష్ పాడు మొద్దులగూడెం వడ్లగూడెం ముష్టిబండ మందలపల్లి దమ్మపేట లచ్చాపురం పట్వారిగూడెం బాలరాజుగూడెం తదితరచోట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన చిత్రపటాలను పూలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరికీ అవసరమైన హక్కులు అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు ఆయన నిర్మించిన రాజ్యాంగ తత్వాలను ఆధారంగా చేసుకుని ఎస్సీ సబ్ ప్లాన్ రూపొందించి ఆ నిధుల ద్వారా హరిజనవాడల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నామన్నారు అంబేద్కర్ ఆశయాల సాధన లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అణగారిన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎజెండా అన్నారు హరిజనవాడలలో అభివృద్ధి కోసం నూతన అధ్యాయనానికి నాంది పలుకుతూ ఈరోజు

ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ , దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , రావు గంగాధర్ రావు , కొయ్యల అచ్యుత రావు ,ఎర్రగొర్ల రాధాకృష్ణ ,చిన్నశెట్టి యుగంధర్ ,ముళ్ళ పూడి వెంకటేశ్వరరావు ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ ,పర్వతనేని ప్రసాద్ ,సాయిల నర్సి , పగడాల రాంబాబు , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చల పార్వతి ,జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమని ,మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పొదిలి జ్యోతి ,దొడ్డ భాస్కర రావు,చిన్నశెట్టి సత్యనారాయణ ,చీకటి శ్రీనివాసరావు , నూనె శ్రీనివాస్ , మాజీ సర్పంచ్లు మడకం రాజేష్ , కోర్స సాగర్ ,కుర్సం శ్రీనివాసరావు , ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పంచాయతీరాజ్ డీఇ శ్రీధర్, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ఎంపీడివో రవీంద్రరెడ్డి ,ఎంపీఓ రామారావు , తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

**ముందస్తుగా బడిబాట కార్యక్రమం.**
**ప్రధానోపాధ్యాయుడు జెతురా%శీ%నాయక్.**





ఖానాపురం ఏప్రిల్ 14 వుదయం ప్రతినిధి.మండలంలోని నాజీతండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో కలిసి అంబేద్కర్134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెతురా%శీ%నాయక్ తెలిపారు. జూన్ నెలలో నిర్వహించే బడిబాట కార్యక్రమమును ముందస్తుగానే బడి పిల్లలతో తండాలో భారీ ర్యాలీ నిర్వహించి బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు తెలుపుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వ%శీ% పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలుపుతూ, ప్రైవేటు పాఠశాలకు విద్యార్థులు పంపించి విద్యార్థుల తల్లిదండ్రులు ఇల్లు ఒళ్ళు గుల్లుగా చేసుకొని అవస్థలు పడవద్దు అని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు పై స్థాయిలలో వివిధ హెూదాలో స్థిరపడ్డ వారు చాలామంది ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే సూరయ్య, డి వీరన్న,జి పవన్ కుమార్, తండ పెద్దలు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి...



మేట్ పల్లి ఏప్రిల్ 14 (వుదయం విలేఖరి) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాష అన్నారు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నారు సమాజంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారన్నారు అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్ ముద్దం ప్రశాంత్ కోరే రాజ్ కుమార్ సమీర్ తదితరులు పాల్గొన్నారు

# మానసిక స్వాతంత్ర్యమే నిజమైన స్వాతంత్ర్యం...

ప్రజాస్వామ్యం సామ్యవాదం లౌకికవాద సూత్రాలను పొందుపరిచే రాజ్యాంగాన్ని కలిగి ఉన్నందుకు నా దేశం గురించి నేను గర్విస్తున్నాను



జగిత్యాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాసిల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళులర్పించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ భారతదేశపు అత్యంత గొప్ప నాయకులలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ ఒకరరని ఆయనకు ఎవరూ సాటి రారన్నారు స్వేచ్ఛ సమానత్వం గురించిన ఆలోచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ ఈ రోజు దేశం మొత్తం ఆ గొప్ప నాయకుడి జయంతిని జరుపుకొంటోందని ఆయన బోధనలను గుర్తుంచేసుకుంటుందన్నారు దేశంలోని కోట్ల మంది ప్రజలు డాక్టర్ అంబేద్కర్ ఉన్నత నైతిక ప్రమాణాలు సూత్రాల నుండి ప్రేరణ పొందుతున్నారు రాజ్యాంగం రచించడంలో ఆయన స్థానం ప్రత్యేకం డాక్టర్ అంబేద్కర్ స్వాతంత్ర్యం తరువాత భారతదేశానికి మొదటి న్యాయ మంత్రి కూడా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మధ్యప్రదేశ్‌లోని మహర్ దళిత కుటుంబంలో జన్మించారు చదువుకోవాలనే కోరిక ఆయనకు బలంగా ఉండేది ఎంతో కష్టపడి చదివారు అత్యంత విద్యావంతులైన భారతీయులలో ఒకరిగా మారడానికి అనేక అడ్డంకులు సవాళ్లను ఎదుర్కొన్నారు అంబేద్కర్ సూక్తులు కోట్లు లక్షలాది మందికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయి ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు కొక్కు గంగాధర్ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి పట్టణ ఎస్సి మోర్చా అధ్యక్షులు నక్క జీవన్ జగిత్యాల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత జగిత్యాల పట్టణ ఇంచార్జ్ మ్యాదరి అశోక్ పట్టణ మాజీ అధ్యక్షులు వీరభద్ర అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్ సింగం పద్మ పట్టణ కిషన్ మోర్చా అధ్యక్షులు ముద్దం రాము జున్ను రవీందర్ కుర్మా రమేష్ చేన్నడి మధురిమ భానుప్రియ మామిడాల కవిత కాశెట్టి తిరుపతి రాజగోపాల్ చిట్యాల రాము గంగారెడ్డి రాగిళ్ల నారాయణ జగిత్యాల పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు

కొత్తగూడ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి ):కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు నోముల ప్రశాంత్ తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల నాయకులకు గ్రామ కమిటీ నాయకులకు పత్రిక ప్రింట్ మీడియా మిత్రులు అందరికీ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.



# దళితుల విముక్తి కోసం సమాన హక్కుల కోసం పోరాడిన యోధుడు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండిగులపల్లి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు కృష్ణవేణి మాట్లాడుతూఆర్థిక రాజకీయ సాంఘిక దాస్యంలో మగ్గుతున్న దళితుల విముక్తి కోసం సమాన హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్అని అన్నారు. . అదేవిధంగా దళితుల వెట్టి చాకిరీ కి వ్యతిరేకంగా విద్య ఉద్యోగాల అవకాశాల కోసం మంచినీరు పొందే హక్కు కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని ,రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా రాజ్యాంగ నిర్మాణంలో అతి కీలక పాత్ర వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత ప్రజలకు రాజకీయ సాంఘిక హక్కుల కల్పించేందుకు ఎనలేని కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ కుల నిర్మూలన పోరాట అవగాహనను కృషిని మరింత ముందుకు తీసుకెళ్లడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, భాగ్యమ్మ, ఆమని, సహదేవ్,తదితరులు పాల్గొన్నారు.

# లేనివారికి సహాయం చేయడమే మానవ ధర్మం...

- బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు
- కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి),భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ వద్ద కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ముందుగా చలివేంద్రం వద్ద ఏర్పాటు చేయబడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి దాసి నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా డాక్టర్ దాసి నాగరాజు, ఝాన్సీ దంపతులు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. దీంతోపాటు వేసవి ఎండలు మండుతున్న సందర్భంగా పాదాచారుల కోసం చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసి నాగరాజు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, పేద ప్రజలకు తోచిన విధంగా సేవ చేయడం కోసమే కారుణ్య స్వచ్ఛంద సంస్థ స్థాపించబడిందని తెలిపారు. ప్రతి పౌరుడు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, కష్టాల్లో ఉన్న వారికి మనకు తోచిన విధంగా ఎంతో కొంత సాయం చేయాలని లేనివారికి సహాయం చేయటమే మానవ దర్మం అని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో బిజెపి నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్, రచ్చ చక్రధర్, కారుణ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి),భారతీయ జనతా పార్టీ ప్రగతినగర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొల్లి మాధవి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అ మహనీయుని సేవలను గుర్తు చేస్తూ అంబేద్కర్ సమ సమాజ నిర్మాణానికి చేసిన కృషి మరవలేనిదని ప్రపంచం మెచ్చదగిన అందరికీ ఆమోదయోగ్యమైన భారత రాజ్యాంగాన్ని భావిభారత నిర్మాణం కోసం రచించారని అటువంటి మహానుభావుని జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ సేవలను గుర్తించి భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చి సత్కరించిందని అంతేకాకుండా అంబేద్కర్ కు సంబంధించి పంచ తీర్థాలను ఏర్పాటు చేసిందని, కాంగ్రెస్ ఎప్పుడు అంబేద్కర్ ను రాజకీయంగా వాడుకోవడం తప్ప ఏనాడు సముచిత స్థానం, గౌరవం కల్పించలేదని ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్ ను ఓడించడంలో కీలక పాత్ర పోషించిందని, అంబేద్కర్ మీద ఎన్నికల్లో గెలిచిన వ్యక్తికి పద్మ అవార్డు సైతం ఇచ్చి అంబేద్కర్ కు ఎటువంటి గుర్తింపు ఇవ్వలేదని, ఆనాటి నుండి కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలు చేయటం తప్ప ఏనాడు అంబేద్కర్ ను గౌరవించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, బిక్షపతి యాదవ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు దాసి నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్, స్థానిక ప్రధాన కార్యదర్శి మదన్మోహన్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఎం ఆర్ ఎస్ రాజు, పార్లమెంట్ నాయకులు సుమన్ రావు, జిల్లా నాయకులు రచ్చ చక్రధర్, యువమోర్చా నాయకులు కార్తీక్ , భూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సచిన్, అర్జున్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**టిడిపి రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను రాసిన రాజ్యాంగాన్ని నాయకులకు కార్యకర్తలకు వివరించారు ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ యాదవ్ లతోపాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణతో సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం...

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ఏప్రిల్14(వుదయం ప్రతినిధి):అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించి సురక్షిత భారతాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల సంబంధిత కరపత్రాలు, గోడప్రతులను అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో భాగంగా జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని 4 అగ్నిమాపక కేంద్రాల అధికారులు, అగ్నిమాపకులు, వివిధ రకములైన ఆవరణలు అనగా ఆసుపత్రులు, సినిమా థియేటర్స్, రైల్వే స్టేషన్, ఫంక్షన్ హాల్స్, పాఠశాలలు, కళాశాలలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ రకాల వ్యాపార, వాణిజ్య భవనములు, గోదాములు మొదలగు ఆవరణలు సందర్శించి అగ్ని ప్రమాదముల పట్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుట, అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరముల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టి వారికి అగ్ని ప్రమాదముల నివారణపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, చెన్నూర్ ప్రాంతాలలోని అగ్నిమాపక కేంద్రాల అధికారులు వారి కేంద్రాల పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణ పై విస్తృత స్థాయి ప్రచారం చేపట్టాలని, అత్యవసర సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. మంచిర్యాల అగ్నిమాపక కేంద్రం పరిధిలో 8712699195, 8712699194, బెల్లంపల్లి అగ్నిమాపక కేంద్రము 8712699199, 8712699198, జన్నారం అగ్నిమాపక కేంద్రము 8712699197, 8712699196, చెన్నూర్ అగ్నిమాపక కేంద్రం 8712699201, 8712699200 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు,

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్,**
**అంబేద్కర్ సేవలు వెలకట్టలేనిది,**
**అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి)సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.నాగర్ కర్నూల్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్వాతంత్రం ఫలాలు దేశంలోని ప్రజలందరికీ అందాలన్న దృఢ సంకల్పంతో భారత రాజ్యాంగాన్ని రచించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన మహనీయుడని, దళిత గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాల కు రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడిగా అభివర్ణించారు. సమాజం లో సమానత్వం, న్యాయం మరియు స్వేచ్ఛ కోసం అహర్నిశలు ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి, భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావిగా ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ రెవిన్యూ అమరేందర్ ,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రవణ్ కుమార్, కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి పూలే అంబేద్కర్ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.

# డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కి బిజెపి ఘన నివాళి



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి)
భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ పెద్దలు నాగురావ్ నామాజి, రతంగ పాండు రెడ్డి, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగురావ్ నామాజి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని 1952 లోక్ సభ ఎన్నికల్లో నెహ్రూ నేతృత్వంలో కమ్యూనిస్టులతో చేతులు కలిపి అంబేద్కర్ ని ఓడించడంలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. అంబేద్కర్ ని ఓడించిన ఎస్ ఎస్ కజ్రోల్కర్ కు 1970 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పద్మ భూషణ్ తో సత్కరించిందని తెలిపారు. అనేకసార్లు అంబేద్కర్ ని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని ప్రజలు గమనించాలని ఆయన గుర్తు చేశారు. భాజపా నాయకులు కార్యకర్తలచే భారత రాజ్యాంగ పీఠిక ను చదివించి ప్రమాణం చేయించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆశప్ప,

నందు నామాజీ, విజయ్ కుమార్, మహబూబ అలీ, మదన్, రఘువీర్ యాదవ్, టౌన్ బిల్డర్ వెంకటరాములు, గోపాల్ యాదవ్, కృష్ణ, మిర్చి వెంకటయ్య, నగేష్ ,శ్రీనివాస్, హనుమంతరావు, రఘు, భీమ్ రాజ్, లింగరాజ్ ,సైదప్ప, మొగులప్ప ,ఉషన్న యాదవ్ , చలపతి, ప్రభాకర్, మణిశంకర్, తాజుద్దీన్, జమీర్ పాషా, విజయ్, నరేందర్ , గజానంద్, శివకుమార్, సతీష్ లు పాల్గొన్నారు.

# ఊరుకొండ లో అంబేద్కర్134వ జయంతి వేడుకలు

**బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అంబేద్కర్ జయంతిలో పాల్గొన్నారు**



ఊర్కొండ ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంఈరోజు ఊరుకొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు నివాళులు అర్పించడం జరిగింది అదేవిధంగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని మాట్లాడడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ లక్ష్మారెడ్డి మండల అధ్యక్షులు కే రాజేంద్ర గౌడ్ జనరల్ సెక్రెటరీ పరశురామ్ గారు బ్రహ్మచారి గారు లక్ష్మణ్ కుమార్ గౌడ్ సందీప్ కుమార్ కుమ్ము శ్రీను మల్లేష్ ఆంజనేయులు కిట్టు గోపి శివ తదితరులు పాల్గొనడం జరిగింది

# రాజ్యాంగాన్ని గౌరవించటం మనందరి బాధ్యత....

**: కాంగ్రెస్ సీనియన్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి.**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14,(వుదయం ప్రతినిధి),రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే కాంగ్రెస్ లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి డివిజన్లలో కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని దీనిలో భాగంగా 11వ రోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతో పాటు మీరందరూ పాల్గొని మీ వంతు బాధ్యతను మీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.**



ఖానాపురం ఏప్రిల్ 14 వుదయం ప్రతినిధి.
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి ఇంటి వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల యువతకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ల జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మూడు పోల్ సింగ్, జిల్లా నాయకులు శాఖమూరి ముఖేష్ చౌదరి, దేవినేని వేణుగోపాల్ రావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తాఫా, ముఖ్య నాయకులు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండవ ప్రసాదరావు, జాడి అచ్యుతం, వీరమనేని సాగర్ రావు, పల్నాటి శ్రీను, గ్రామపార్టీ అధ్యక్షులు పిండి కుమార్, ఎస్ కే కమాలుద్దీన్, నాయకులు కోరే రాములు, ఆరే సం పత్, నాంచారి కుమారస్వామి, భాను ప్రసాద్, జటంగి నాగరాజు, మాయల ఏకాంబరం, రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# శబరి పీఠంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ






నారాయణపేట టౌన్ ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి)
అయ్యప్ప జన్మదినం సందర్భంగా స్థానిక వలంపల్లి రోడ్డులో గల అయ్యప్ప శబరి పీఠంలో సోమవారం అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలను అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.పడిపూజలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించగా, రాజ్ కుమార్ రెడ్డి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, రుద్రారెడ్డి, గోపాల్ గౌడ్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, గోపాల్, నర్సింహనాయుడు, ఎ.నర్సింహులు, లక్ష్మీకాంత్, నందుకుమార్, చామకూర నగేష్, భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన లింగారెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దేశంలో రిజర్వేషన్ల అమలు ప్రక్రియతో సామాన్యుడు రాజ్యాధికారం విద్యా ఉద్యోగ ప్రాధాన్యత లభించిందని కొనియాడారు ఈకార్యక్రమంలో సోమిడి శేఖర్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోనీ బాలయ్య ఆరేపేట కాంగ్రెస్ నాయకులు పుడుకరపు ఈశ్వర్ రెడ్డి ముగ్గు గణేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్






## మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడుల్లో స్తబ్దత

- 11 నెలల కనిష్టానికి ఈక్విటీ ఎంఎఫ్‌లు
- మార్చిలో 14 శాతం తగ్గుదల

న్యూఢిల్లీ : స్టాక్ మార్కెట్లలో నెలకొన్న అస్థిరత మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపై తీవ్రంగా పడుతోంది. అమెరికా టారిఫ్‌ల దెబ్బకు తీవ్ర ప్రతికూలతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో మార్కెట్లలో ఈ ఏడాది మార్చిలో ఈక్విటీ మ్యూచు వల్ ఫండ్ల పెట్టుబడులు రూ.25,082 కోట్లకు తగ్గాయి. ఇది 11 నెలల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. ఇంతక్రితం ఫిబ్రవరి ఎంఎఫ్ పెట్టు బడుల్లోనూ 14 శాతం పతనం చోటు చేసుకుంది. మరోవైపు గడిచిన మార్చిలో క్రమబద్ధమైన పెట్టుబడులు ఎస్ఐపిలు రూ.25,925 కోట్లకు తగ్గి.. నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) గణంకాల ప్రకారం.. గడిచిన మార్చిలో ఈక్విటీ ఆధారిత ఎంఎఫ్‌ల్లో రూ.25, 082 కోట్ల పెట్టుబడులు చోటు చేసుకున్నాయి. ఇంతక్రితం ఫిబ్రవరి నెలలో రూ.29,303 కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్ 2024లో రూ.18,912 కోట్ల ఈక్విటీ ఎంఎఫ్‌లు చోటు చేసుకోగా.. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి.

## భారత ఎగుమతుల్లో అనిశ్చితి

న్యూఢిల్లీ : అమెరికా సుంకాలను నిలిపివేసినప్పటికీ భారత ఎగుమతుల్లో అనిశ్చితి నెలకొంది. చాలా దేశాలపై అమెరికా విధించిన పరస్పర సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేయడం భారత ఎగుమతిదారులకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. అయినప్పటికీ అమలులో ఉన్న 10 శాతం బేస్‌లైన్ సుంకాల భారాన్ని ఎవరు భరించాలనే దానిపై ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సుంకం తమ లాభాలను ఒత్తిడికి గురి చేస్తోందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. వియత్నాం, బంగ్లాదేశ్ వంటి పోటీ దేశాలు బేస్‌లైన్ సుంకాలను భర్తీ చేయడానికి అమెరికా కొనుగోలుదారులకు డిస్కౌంట్లను అందించవచ్చని ఎగుమతిదారులు అంటున్నారు. భారత్ కంటే ముందు ఆయా దేశాలు అమెరికాలో ద్వైపాక్షిక ఒప్పందాలకు సిద్ధం అవుతున్నాయని తెలిపాయి. "10 శాతం బేస్‌లైన్ టారిఫ్‌ను ఎవరు చెల్లిస్తారనేది పెద్ద ప్రశ్న..? ఇది వినియోగదారుడా, దిగుమతిదారుడా, ఎగుమతిదారుడా లేదా వారందరూ పంచుకుంటారా? ఏదైనప్పటికీ పరిశ్రమలో డిమాండ్ తగ్గడం ద్వారా మార్జిన్లు పడిపోనున్నాయి." అని టెక్స్‌టైల్ కమిటీ ఐసిసి ఛైర్మన్ సంజరు జైన్ పేర్కొన్నారు.



## యుపిఐ సేవల్లో అంతరాయం




న్యూఢిల్లీ : డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యుపిఐల్లో మరోమారు అంతరాయం చోటు చేసుకుంది. దేశ వ్యాప్తంగా ఈ సేవలు స్తంభించడంతో పలు చెల్లింపులు నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో గూగుల్ పే, ఫోన్‌పే, పేటియం, ఇతర థర్డ్ పార్టీ యాప్స్ పని చేయలేదు. దీంతో సామాజిక మాధ్యమాల్లో వేలాది మంది నెటిజన్లు తన నిరసన, అసహనంను వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్య వల్ల చెల్లింపుల్లో అవాంతరం చోటు చేసుకుందని ఎన్‌పిసిఐ తెలిపింది. దీన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది. ఇంతక్రితం మార్చి 26న, ఏప్రిల్ 2న కూడా యుపిఐ చెల్లింపుల్లో అంతరాయం చోటు చేసుకుంది.

## రిజర్వు బ్యాంకు నివేదిక వెల్లడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి అమరావతి : అధిక ధరలతో గ్రామసీమలు కన్నీరు పెడుతున్నాయని రిజర్వుబ్యాంకు తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గత ఏడాది సెప్టెంబర్ నురచి ఈ ఏడాది మార్చి వరకు అనేక అరశాలపై గ్రామీణ ప్రారతంలో పరిస్థితిని రిజర్వ్‌బ్యారకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన తాజా సర్వే విశ్లేషిరచిరది.




ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 95 శాతం కన్నా ఎక్కువ మంది ధరలు పెరిగాయని చెప్పారు. 3.4 శాతం మంది ధరలు నిలకడగా ఉన్నాయని చెప్పగా, కేవలం 1.5 శాతం మంది మాత్రమే ధరలు తగ్గినట్లు చెప్పడం గమనార్హం.ధరా ఘాతం నుండి విముక్తి ఇప్పుడప్పుడే లభించే అవకాశం లేదని కూడా పలువురు అభిప్రాయ పడుతున్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 88.7 శాతం మంది వచ్చే ఏడాది కూడా ధరలు పెరుగుతాయని చెప్పగా, 5.4 శాతం మంది నిలకడగా ఉరటాయని, 5.9 శాతం మంది తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. వస్తువుల ధరలతో పాటు చేస్తున్న ఖర్చులు కూడా పెరుగుతున్నట్లు పలువురు అభిప్రాయ పడ్డారు. ఏకంగా 90.5 శాతం మంది ఖర్చులు పెరిగినట్లు చెప్పడం గమనార్హం. వచ్చే ఏడాది కూడా ఖర్చులు పెరిగే అవకాశం ఉందని 90.8 శాతం మంది అభిప్రాయపడ్డారు.

ఉపాధి అవకాశాపై కూడా పల్లె ప్రజలు పెదవివిరుస్తున్నారు. 35.4 శాతం మంది ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని చెప్పగా, మరో 24.9శాతం మంది ఎటువంటి మార్పు లేదని చెప్పారు.

## పారిశ్రామికోత్పత్తి భారీ పతనం

### ఏడు నెలల కనిష్టానికి చేరిక
### పేలవంగా తయారీ, మైనింగ్ రంగాలు



న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో సరుకుల డిమాండ్ తగ్గుతోంది. ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తి సైతం నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో పారిశ్రామికోత్పత్తిలో భారీ పతనం చోటుచేసుకుంది. కేంద్ర గణాంకాల శాఖ (ఎన్ఎస్ఓ) అధికారికంగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రస్తుత ఏడాది ఫిబ్రవరిలో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) వృద్ధి 2.9 శాతానికి పరిమితమైంది. ఇది ఏడు నెలల కనిష్ట స్థాయి కావడంతో తీవ్ర ఆందోళనకరంగా మారింది. గతేడాది ఇదే నెలలో ఐఐపి వృద్ధి 5.6 శాతంగా ఉండటం గమనార్హం. ఏడాది కాలంలో ఈ స్థాయిలో పతనం కావడం, అంతర్జాతీయ పరిణామామాల నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థ సుస్థిరతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పారిశ్రామికోత్పత్తి ఈ స్థాయిలో పతనం కావడానికి తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల పనితీరు అత్యంత పేలవంగా ఉండటమే ప్రధాన కారణమని ఎన్ఎస్ఒ గణంకాలు స్పష్టం చేస్తున్నాయి.

**సాధారణ వస్తువులకు సైతం**

దేశ వ్యాప్తంగా సాధారణ వస్తువుల కొనుగోలుకు ప్రజానీకం తటపటాయించే పరిస్థితి ఏర్పడింది. గత ఏడాదితో పోలిస్తే ఎన్ఎస్ఒ నివేదిక ప్రకారం 2025 ఫిబ్రవరిలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ సరుకుల ఉత్పత్తి 2.1 శాతానికి పడిపోవడం దీనికి నిదర్శనం. రోజువారీ వినియోగంలో అత్యంత సాధారణమైన వీటి వినియోగానికి కూడా ప్రజలు తటపటాయించే పరిస్తితి రావడం ఆర్థిక తిరోగమనానికి నిదర్శనంగాచెబుతున్నారు. మొత్తం మీద తయారీ రంగంలో వృద్ధి 2.9 శాతానికి మందగించింది. గతేడాది ఇదే నెలలో 4.9 శాతం పెరుగుదల నమోదయ్యింది. ఇదే నెలలో గనుల రంగం ఉత్పత్తి 8.1 శాతంగా చోటు చేసుకోగా, ఫిబ్రవరిలో ఏకంగా 1.6 శాతానికి క్షీణించింది. 2024 ఫిబ్రవరిలో 7.6శాతం వృద్ధిని కనపరిచిన విద్యుత్ రంగం తాజాగా 3.6 శాతానికి తగ్గిపోయింది. గత ఏడాది ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.3 శాతంగా ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 6.6 శాతానికి పడిపోయింది. ముడి చమురు, బొగ్గు, ఇనుము, వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటికి సంబంధించిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి వృద్ధి 2.8 శాతానికి పడిపోయింది. ఇది అంతకుముందు ఏడాది ఫిబ్రవరిలో 5.9 శాతంగా నమోదయ్యింది. ఇదే సమయంలో కలప, స్టీల్, గ్లాస్, విలువైన లోహాలతో చేసిన తుది వస్తువులకు సంబంధించిన ఇంటర్మీడియట్ గూడ్స్ ఉత్పత్తి వృద్ధి 1.5 శాతానికి పడిపోయింది. ఈ విభాగం 2024 ఇదే నెలలో 8.6 శాతం పెరుగుదలను సాధించింది. స్థూలంగా గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో ఐఐపి వృద్ధి 4.1 శాతానికి పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య యుద్ధం ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అంచనాలకు భిన్నంగా నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వ అట్టహాస ప్రకటనల నేపథ్యంలో వివిధ అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు గతంలో భారీ అంచనాలను వ్యక్తం చేశాయి. రాయిటర్‌పోల్స్‌లో పాల్గొన్న ఆర్థిక వేత్తలు నాలుగుశాతం వృద్ధిని అంచనా వేశారు. బ్లూమ్‌బెర్గ్ కూడా 3.6శాతం వృద్ధిని అంచనా వేసింది. వీరి అంచనాలకు తగ్గట్టుగానే 2025 జనవరిలో 5.01 శాతం వద్ద ధృడంగా ప్రారంభమైన వృద్ధి గణాంకాలు రెండు నెలల కాలంలోనే భారీగా పతనంకావడం విశేషం

## ఎసి అమ్మకాల్లో రెట్టింపు వృద్ధి

సామ్‌సంగ్ వెల్లడి




గూర్‌గావ్: ప్రస్తుత ఏడాది జనవరి నుంచి మార్చి కాలంలో తమ ఎసి అమ్మకాల్లో రెట్టింపు వృద్ధిని నమోదు చేశామని సామ్‌సంగ్ డిజిటల్ అప్లయిన్సెస్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ గుఫ్రాన్ అలాం తెలిపారు. ఈ రంగం పరిశ్రమ 20-25 శాతం పెరుగుదలను చవి చూడగా.. తమ సంస్థ మరింత మెరుగ్గా రాణించిందన్నారు. ఎసి విభాగంలో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 10 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నామన్నారు.

తమ కొత్త బెస్పోక్ ఎఐ విండ్ ఫ్రీ ఎసి శ్రేణీ ధరలు రూ.32,990-రూ.60,990గా ఉన్నాయన్నారు.

## గూగుల్‌లో వందలాది మందికి ఉద్వాసన

వాషింగ్టన్ : ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ మరోమారు ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈసారి ఆండ్రాయిడ్, పిక్సెల్, క్రోమ్ టీమ్‌ల నుంచి వందలాది మంది ఉద్యోగులను తొలిగించేస్తోందని సమాచారం. ఇప్పటికే వీరికి నోటీసులు కూడా పంపినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఆపరేషన్‌లను స్ట్రీమ్‌లైన్ చేయడం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధిక వృద్ధి రంగాలలో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడం కోసమే ఉద్వాసనలు చేపడుతోందని పరిశ్రమ వర్గాల అంచనా. మరోవైపు ఆర్థిక అనిశ్చితులు, ఎఐ ప్రాజెక్టుల వ్యయం పెరగడం కూడా కారణమని తెలుస్తోంది.

## ఎస్ఐపిల్లో తగ్గిన పెట్టుబడులు

ముంబయి : ఈ ఏడాది మార్చిలో సిస్టమెటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపి) పెట్టుబడుల్లో తగ్గుదల చోటుచేసుకుంది. 2025 ఫిబ్రవరిలో రూ.25,999 కోట్లుగా ఉన్న పెట్టుబడులు.. మార్చిలో స్వల్పంగా 0.28 శాతం తగ్గి రూ.25,926 కోట్లుగా నమోదయ్యాయి. అయినప్పటికీ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ మొత్తం ఎయుఎం 23.11 శాతం వృద్ధితో రూ. 65.74 లక్షల కోట్లకు చేరిందని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) తెలిపింది. రిటైల్ పెట్టుబడిదారులలో అవగాహన పెరగడం, మ్యూచువల్ ఫండ్లపై నమ్మకంతో ఎయుఎం పెరగడానికి కారణమని ఎఎంఎఫ్ఐ సిఇఒ వెంకట్ చలసాని పేర్కొన్నారు.

## అద్దె మోత . వడ్డీ భారం

### ఆందోళనలో టిడ్కో గృహాల లబ్ధిదారులు
### టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నిరాశే

టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతైనా టిడ్కో గృహాలను పూర్తి చేసి పట్టణ పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా ఈ గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. దీంతో, నెలవారీ అద్దె బాధలు, అప్పు చేసి చెల్లించిన డిపాజిట్లకు వడ్డీ చెల్లింపుతో ఇంకా గృహాలను పొందని లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు గృహాలు పొందిన లబ్ధిదారులు టిడ్కో కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలను ఎదుర్కొంటున్నారు. టిడ్కో ఫ్లాట్లు అందలేదని, కాలనీల్లో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రల్లో పట్టణ ప్రాంత ప్రజలు ఏకరువు పెట్టారు. ఈ సమస్యల పరిష్కారానికి వార్డు సచివాలయాల్లో సిపిఎం నేతలతో కలిసి వినతులు అందించారు.కృష్ణా జిల్లా మచిలీపట్నం నగరంలోని 37 డివిజన్‌కు చెందిన పేటేటి శ్రీథర్, యడవల్లి లక్ష్మి, బిట్ర కావ్య%ౌ% ఉయ్యూరు పట్టణం 15వ వార్డు కాకాని గిరిజన కాలనీలో అద్దె గృహాల్లో నివాసం ఉంటున్నారు. 2017లో టిడ్కో జి-ప్లస్ త్రీ అపార్టుమెంట్లలో ఫ్లాట్ల కోసం ఒక్కొక్కరు రూ.25 వేల చొప్పున డిడిలు చెల్లించారు. డిపాజిట్ చెల్లించి ఎనిమిదేళ్లవుతున్నా వీరికి గృహాలను ప్రభుత్వం స్వాధీనం చేయలేదు. దీంతో, వీరు నెలనెలా వారు నివాసం ఉంటున్న గృహాలకు అద్దె చెల్లించక తప్పడం లేదు. రోజువారీ పనులు చేసుకుంటూ జీవిస్తోన్న ఈ కుటుంబాల వారు డిపాజిట్ కట్టడానికి తీసుకున్న ప్రైవేట్ అప్పునకు వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఈ ముగ్గురి సమస్య మాత్రమే కాదు%ౌ%. టిడ్కో గృహాల లబ్ధిదారుల్లో ఎక్కువమంది పరిస్థితి ఈ విధంగానే ఉది. 2017లో మచిలీపట్నం నగరపాలక సంస్థలోనూ, కృష్ణా జిల్లా గుడివాడ, పెడన, ఉయ్యూరు మున్సిపాల్టీల్లోనూ 28,336 మందిని టిడ్కో గృహాల లబ్ధిదారులుగా ప్రభుత్వం గుర్తించింది. గత వైసిపి ప్రభుత్వం 12,728 మంది ఫ్లాట్ల నిర్మాణాలను వివిధ కారణాలను చూపుతూ రద్దు చేసింది. అయితే, ఫ్లాట్ల డిపాజిట్ నగదును లబ్ధిదారులకు తిరిగి చెల్లించలేదు. మచిలీపట్నంలో 2,150, గుడివాడలో 8,912 మందికి మొత్తం 11,062 మంది లబ్ధిదారులకు ఫ్లాట్లు పంపిణీ చేశారు. మచిలీపట్నంలో 2,050 మంది, ఉయ్యూరు మున్సిపాలిటీలో 2,496 మంది చొప్పున మొత్తం 4,546 మంది టిడ్కో లబ్ధిదారులు గత ఎనిమిదేళ్లుగా గృహాల కోసం ఎదురు చూస్తున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ గృహాల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. టిడ్కో గృహాల నిర్మాణాన్ని కాంట్రాక్టు సంస్థ ఎల్ అండ్ టి కంపెనీ చేపట్టింది. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులను మధ్యలో నిలిపివేసింది. దీంతో, గృహాల నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గృహాల నిర్మాణాన్ని వెంటనే పూర్తి వాటిని తమకు స్వాధీనం చేయాలని, లబ్ధిదారులు కోరుతున్నారు. పూర్తయిన ఫ్లాంట్లను లబ్ధిదారులకు అందించకుండా తీవ్ర జాప్యం చేస్తోంది.

## అమెజాన్ పే వేసవి ప్రత్యేక డీల్స్




హైదరాబాద్: ఉత్తమమైన వేసవి విడిది ప్రణాళికల్లో అమెజాన్ పేను ఉపయోగించడం ద్వారా ప్రత్యేక డీల్స్‌ను పొందవచ్చని ఆ సంస్థ పేర్కొంది. విమానాలు, హోటళ్లు, మూవీ టిక్కెట్లు తదితర ఎన్నో వాటిపై ప్రత్యేకమైన ప్రయోజనాలను అందిస్తున్నట్లు పేర్కొంది. పలు ఎయిర్‌లైన్స్‌లో 25 శాతం వరకు రాయితీ పొందవచ్చని పేర్కొంది. హోటళ్ల బుక్కింగ్‌పై 18 శాతం క్యాష్‌బ్యాక్ అందిస్తున్నట్లు తెలిపింది. అమెజాన్ పే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డును ఉపయోగించడం ద్వారా 5 శాతం వరకు క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చని పేర్కొంది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



గువ్వలదిన్నె గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలులి (గద్వాల ఏప్రిల్ 14 వుదయం ప్రతినిధి )కుల, మత బేధం లేకుండా ప్రతి ఒక్కరూ సమానమేనని దిశా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీపాదరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటిసి వెంకటేష్ గౌడ్ లు అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం
కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతీయులకు ఆరాధ్యుడు బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేష్ గౌడ్, బీజేపీ నాయకులు, ఎంఆర్పీఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు కేవలం ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు మాత్రమే చెందిన వాడు కాదు ఆయన మన అందరికీ దైవం రాజ్యాంగ నిర్మాత ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరికీ స్ఫూర్తిదాయకం నేడు డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా వెన్నారం గ్రామంలో అంబేద్కర్ కొత్తగా అంబేద్కర్ సెంటర్ ... విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం ప్రారంభించారుకాంగ్రెస్ పార్టీ డోర్నకల్ సొసైటీ వైస్ చైర్మన్ శెట్టి వెంకన్న గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతరత్న రాజ్యాంగాన్ని రాసిన పేద ప్రజలకు బతుకులలో వెలుగులోకి నింపారని అన్నారు.. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బ తీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారికి కుట్రను తిప్పి కొట్టేందుకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగం పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు.. అణగారిన వర్గాలకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరాణం అని బడుగు బలహీనుల జీవితంలో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి రాము, మత్స్య శాఖ డైరెక్టర్ ముద్రబోయిన వీరేందర్, కొప్పుల రంజాన్, జక్కుల వెంకన్న, మలేటి పార్టీ సతీష్, చింతల కృష్ణమూర్తి, పాసులేంటి వీరేందర్, ఒట్టే మల్లయ్య, అంబేద్కర్ కమిటీ నాయకులు మందుల హుస్సేన్, బోల్లికొండ అంజయ్య, కొత్త పెల్లి కొరి వీరన్న, పల్లె వీరన్న, పల్లె అంజయ్య, పల్లె ముత్తయ్య, పల్లె ఉప్పలయ్య, బొబ్బిలి సైదులు, నిమ్మాది రమేష్, మందుల ఉపేందర్, కొత్త పెల్లి నాగరాజు, అంబేద్కర్ యూత్ నాయకులు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ ఏప్రిల్14(వుదయం ప్రతినిధి):
దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని.. పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని తెలిపారు.. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పటాన్చెరు సిఐ వినాయక్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి,



వెంకటేష్, నర్రా బిక్షపతి, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కోటలో ఘనంగా అంబెడ్కర్ జయంతి వేడుకలు



వరంగల్ ఈస్ట్, తూర్పు కోట ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): వరంగల్ ఈస్ట్, ఖిలా వరంగల్ అంబేద్కర్ ఆలోచన విధానం కమిటీ ఆధ్వర్యంలో కిల వరంగల్ తూర్పుకోట ఆటో స్టాండ్, హనుమాన్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.

కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ పాల్గొని జెండా ఆవిష్కరించి అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డా, బి.ఆర్ అంబేద్కర్ నేటి తరం యువతకు ఎంతో ఆదర్శం అని, యువత అంబేద్కర్ జీవితాన్ని,రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కందిమల్ల మహేష్,ఆదర్శనగర్ కాలనీ అధ్యక్షులు బరిగల రవీందర్, జన్ను రాజు, గన్నారపు రమేష్, తగరపు వేణు, ప్రభాకర్, జర్జీ, యాకుబ్, రఘు, పూర్ణచ్చందర్, అరవింద్,రంజిత్, కార్తీక్, శేఖర్, కలకొట్ల కుమార్,భరత్, రఫిజ్, రాజేష్ లతో పాటు కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ టైగర్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

## యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

వరంగల్ ఏప్రిల్ 14 ( వుదయం ప్రతినిధి ) :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అసెంబ్లీ టైగర్ , యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. వరంగల్ లోని ఓంకార్ భవన్ లో సోమవారం మీడియా సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు , అసెంబ్లీ టైగర్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే యంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభ సభ మే 12 వ తేదీన మచ్చాపూర్ స్తూపం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ చేశారు. కామ్రేడ్ ఓంకార్ త్యాగాలకు నిలువెత్తు ఆదర్శం అని రాజకీయాలకు వన్నె తెచ్చిన త్యాగధనులు అని చట్టసభల్లో ప్రజా ప్రతినిధులు ఎలా వ్యవహరించాలో వాటికి వన్నె తెచ్చిన మహోన్నత నేత అని అన్నారు.




ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ తరువాత నర్సంపేట కేంద్రంగా మలి దశ భూ పోరాటం ప్రారంభమైందన్నారు. అది ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విస్తరించి లక్షలాది ఎకరాల భూ పంపిణీ జరిగింది అని ఇది సహించని భూస్వాములు నరహంతక ముఠాలు కలిసి సాగించిన నిర్బంధం లో వందలాది మంది కార్యకర్తలు అమరత్వం పొందినారు అని ఈ క్రమంలో నిర్బంధం పేరుతో నాటి సిపిఎం ఓంకార్ ని పార్టీ నుంచి వెళ్ళి గొట్టం జరిగింది. అసమయంలో ఓంకార్ ప్రజాలందరి ఒత్తిడి తో 1984 ఫిబ్రవరి 18 వ తేదీన వరంగల్ నగరం లో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ( యంసిపి) ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొద్ది కాలంలోనే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సంబంధాలతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యంసిపిఐ) గా ఏర్పాటు చేయడం జరిగింది అని 2006 లో మరికొన్ని రాష్ట్రాల నుంచి పార్టీ లో చేరికల తో దేశం లో కమ్యూనిస్టు లను ఐక్యం చేయాలని లక్ష్యంతో యంసిపిఐ (యు) గా పని చేస్తున్న క్రమంలో దేశంలో ఉన్న కులం సమస్యను కమ్యూనిస్టు పార్టీ లు విస్మరించి అగ్రవర్ణాల చేతిలో కి దేశ పాలనా పగ్గాలు శాశ్వతంగా చేరడమే కాకుండా కమ్యూనిస్టు పార్టీల్లో బహుజన శక్తుల పొందిక తగ్గటం దేశ సామాజిక ఆర్థిక మూలాలను కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా అవగాహన నుంచి దూరం పెట్టడం దానిలో భాగంగా నే మురళీధరరావు బిసి రిజర్వేషన్ కానీ మండల్ కమీషన్ రిజర్వేషన్ విషయం కమ్యూనిస్టు పార్టీ లు తీసుకున్న తప్పుడు నిర్ణయాలు వలన బహుజన సమాజం యావత్ కమ్యూనిస్టు ఉద్యమం పై వ్యతిరేకంగా మారారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కమ్యూనిస్టు లు గుడ్డిగా వ్యతిరేకంగా మాట్లాడటం వలన ప్రజలు ఇతర బూర్జువా రాజకీయాలకు లొంగిపోయిన తీరు గమనించిన ఓంకార్ దేశం లో కుల వర్గ జమిలి పోరాటాలు నిర్మించాలని దానిలో భాగంగా నే వర్గ వ్యవస్థలో బాగంమే కుల వ్యవస్థ అని అందుకు నూటికి తొంబై శాతం ఉన్న బహుజన సమాజం అదికారంలోకి రావాలని మహాజన ఫ్రంట్ నిర్మాణం లో బాగం మయ్యారు అన్నారు. భీం రెడ్డి నర్సింహా రెడ్డి సామాజిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు అని అన్నారు. ఈలాంటి త్యాగధనులు నిర్మాణం కావించిన యంసిపిఐ(యు) నేటికీ ఏ బూర్జువా పార్టీలతో కలువకుండ నిర్మాణం చేసిన కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రారంభ సభ మే 12 న కామ్రేడ్ ఓంకార్ స్మారక స్తూపం వద్ద జరుగుతుంది అని పునర్ నిర్మాణం కోసం సభ నిర్వహణ కోసం దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనే కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య నర్ర ప్రతాప్ కర్ర రాజిరెడ్డి నాగెల్లి కొమురయ్య మాస్ సావిత్రి నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నగర నాయకులు ఐతం నాగేష్ చీపురు ఒదయ్య యెగ్గెని మల్లికార్జున్ నలివెల రవి జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవురి.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

పరకాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి): పరకాల వ్యవసాయ మార్కెట్ నందు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి....అనంతరం పరకాల మండలం నాగారం గ్రామంలో డి ఆర్ డి ఏ మరియు ఎస్ ఈ ఆర్ పి పౌర సరఫరాల శాఖ ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు ఎస్ ఈ ఆర్ పి జిల్లా పౌర సరఫరాల శాఖ గ్రామై క్య సంఘం ఆధ్వర్యంలో సరస్వతి గ్రామైక్యసంఘం ఆత్మకూరు, దామెర మండలంలోని సింగరాజు పల్లె పలు గ్రామాలలో అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని పలుమండలాల గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ ఏప్రిల్14(వుదయం ప్రతినిధి): రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం వ్యాప్తంగా రైతులకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించే సమయంలో ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.!

ధర్మసాగర్, ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని, ధర్మసాగర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ గౌ శ్రీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ఈ రోజు ధర్మసాగర్ మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అను కార్యక్రమాన్ని ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రను నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా జాతీయ పతకాన్ని ఎగురావేశారు. అందరు నాయకులు ప్రతిజ్ఞ చేసి అన్ని గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తల ను ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు గుజ్జప ప్రసాద్ మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం గాంధీ ని, అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా చేస్తూ వారి పరిపాలన మూలంగా దేశం విడిపోయే ప్రమాదమ్మున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యులు గంగారపు అమృతరావు, ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ మంచాల ఎల్లన్న





మరియు మండల సమన్వయ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, నాయకులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలే ఆయుధం...

## జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి నివారణ గురించి అవగాహనను పెంపొందించేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ వారు రూపొందించిన ప్రత్యేక ప్రచార పోస్టర్‌ను జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పోలీస్ ప్రదాన కార్యాలయ ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీ పై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని చిన్నపాటి అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదాలను నివారించవచ్చునన్నారు అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులు చేయడమే ఈ వారోత్సవాలు యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు ఈ పోస్టర్‌లో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అత్యవసర సమయంలో ప్రజలు అనుసరించాల్సిన చర్యలు ఫైర్ సర్వీస్ అంబులెన్స్ సిబ్బంది సమాచారం చక్కగా చూపించబడిందని అన్నారు ప్రజలు ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ కృష్ణకాంత్ ఎల్ ఎఫ్ రవీందర్ జి మదు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్స వెంకట్



అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 14 :(వుదయం ప్రతినిధి ) అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోబాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్స వెంకట్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సా వెంకట్ మాట్లాడుతూ ఆయన రాసిన రాజ్యాంగం మన దేశానికి ఒక దిశానిర్దేశం అయిందన్నారు ఆయన కలలు కన్న సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం అన్నారు కాంగ్రెస్ పార్టీ న్యాయం సమానత్వం హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ గారి మార్గదర్శనాన్ని అనుసరిస్తూ పని చేస్తోందని దేశ ప్రజల హక్కులను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.

ప్రతి ఒక్కరికి విద్య వైద్యం ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేస్తున్నామని ఇది కేవలం డాక్టర్ బాబా సాహెబ్ గారి ఆశయాల వలనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల నరసింహారావు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరకాల లక్ష్మారెడ్డి,బోడ పద్మ, చల్లా వెంకటరావు, బొల్లీకొండ సత్యం, ధారావత్ వెంకటేశ్వర్లు, చింతం నరసింహారావు,ఇనపనూరి జమలయ్య,రూంజా శ్రీను, పరాంకుశం రాజా ,మరిదు వేణు, పోతుగంటి రాంబాబు, ఉకే రామకృష్ణ, బడుగు ముత్తయ్య, ఎస్.కె మదర్, కల్లోజు నరసింహ, రూంజా బాలస్వామి,కోండ్రు రత్నం బాబు, సున్నం జయరాజు, అన్నపురెడ్డిపల్లి మండల అంబేద్కర్ యువజన నాయకులు పాల్గొన్నారు...

# చక్కని ఆరోగ్యం

## ఈ వేసవిలో ఆరోగ్యకరమైన ఆహార నియమాలు



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎన్): ఈ వేసవిలో మిమ్మల్ని మీరు సిద్ధపరచుకోవడం అన్నిటికన్నా ముఖ్యం. వడగాలులు, ఎండ వేడిమి కారణంగా శరీరం డీహైడ్రేషన్, వడదెబ్బల వంటి అనేక ప్రతికూల ప్రభావాలకు లోనవుతూ ఉంటుంది. ఒక్కోసారి ఇవి ప్రాణాంతకాలుగా పరిణమిస్తుంటాయి. వేసవి రానే వచ్చింది, ఎండ ప్రభావాలు కూడా మొదలయ్యాయి. క్రమంగా అనేకులు బీచెస్ లేదా ఇతర చల్లని ప్రదేశాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకుని ప్రయాణాలు కూడా మొదలు పెట్టేశారు.కానీ మన చుట్టూ ఉన్న పరిసరాలు మరియు, కొన్ని ఆహారపు అలవాట్లు మార్చుకోవడం ద్వారా వేసవి నుండి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా ఈ వేసవిలో ఎటువంటి ఆహారప్రణాళికలు అవలంబించాలి అనే ప్రశ్న తలెత్తుతూ ఉండడం సహజం. కానీ వృత్తిపరంగా నైనా ఎండలో వెళ్ళక తప్పని పరిస్థితులు. తద్వారా డీహైడ్రేషన్, చర్మ సమస్యలు (టానింగ్ , ఇన్ఫెక్షన్స్), విటమిన్ లేదా మినరల్స్ లోపాలు వంటి ఆరోగ్యసమస్యలు కూడా సర్వసాధారణం.మరి ఈ సమస్యలకు ఏవైనా సులభమైన పరిష్కారాలు ఉన్నాయా ? నిజానికి కాలానుగుణంగా దొరికే పండ్లలోనే అనేక విటమిన్లు, మినరల్స్ పొందవచ్చు. అలాగని మిగిలిన పండ్లలో దొరకవని కాదు, కాలానుగుణంగా దొరికే పండ్లు తర్వాతి కాలాలలో పెద్దగా కనపడవు కూడా. ఈ వేసవిలో అన్నిటికన్నా ముందుగా ఆహార ప్రణాళికను ఏర్పరచుకోవడం ముఖ్యం.ఈ వేసవిలో కింది పద్ధతులు పాటించడం సూచించడమైనది.ఈ వేసవిలో ఆరోగ్యకరమైన ఆహార నియమాలు 1. మీ ఆహార ప్రణాళికలో భాగంగా కూరగాయలు, పండ్లు ఉండేలా చూసుకోండి:శరీరం హైడ్రేట్ గా ఉండడం ఈ వేసవిలో అన్నిటికన్నా ముఖ్యం. ఏ ఇతర సమస్యలు కూడా దీని తర్వాతనే ఉంటాయి. శరీరం డీహైడ్రేట్ అయ్యే కొద్దీ , చర్మ సమస్యలు ఇతర అంతర్గత సమస్యలు మొదలవుతాయి. కావున హైడ్రేట్ గా ఉంచడం అన్నిటికన్నా ముఖ్యం. తాజా పండ్లు, కూరగాయలు, రోజూవారీ ఆహారంలో భాగంగా తీసుకోవడం ఉత్తమ విధానం సూచించడినది. తద్వారా శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచవచ్చు. నారింజ, లేదా ఇతర ఎరుపు రంగు పండ్లలో విటమిన్లు, మినరల్స్ మాత్రమే కాకుండా బీటా కెరోటిన్ కూడా ఉంటుంది. ఇవి సూర్యుడి ఎండ తీవ్రత నుండి చర్మాన్ని కాపాడటంలో సహాయం చేస్తాయి. మరియు ముదురు రంగు కూరగాయలల్లో రోగ నిరోధక శక్తి తత్వాలు అధికంగా ఉండడం వలన అనేక ప్రతికూల ప్రభావాల నుండి శరీరాన్ని కాపాడగలవు.2. స్నాక్స్ విషయం లో తెలివిగా:వేసవిలో అనేక రకాల స్నాక్ ఎంపికలు మనకు అందుబాటులో ఉంటాయి. కానీ ఎంచుకునే స్నాక్స్ వలన సమస్యలు లేకుండా చూసుకోవడం మన బాధ్యత. డీప్ ఫ్రై, ఆయిల్ పదార్ధాల జోలికి వెళ్లకపోవడమే మంచిది. పుచ్చకాయ, కిరిణీ పండు, కీరా దోసకాయ వంటివి ఎంచుకోవడం మంచిది. వీటిలో ఎక్కువ మోతాదులో నీరు, ఫైబర్ ఉ ండడం వలన ఆకలి తీర్చడం తో పాటు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచగలదు. ఈ వేసవిలో ఆరోగ్యకరమైన ఆహార నియమాలు 3. స్మూతీస్ విషయం లో స్మార్ట్ గా ఉండండి:స్మూతీస్ , మిల్క్ షేక్స్, జ్యూస్ అంటే వేసవిలో ఎంతో మక్కువను ప్రదర్శిస్తుంటాము. పండ్లను నేరుగా తీసుకోవడం లేదా స్మూతీ రూపంలో చక్కెర జోడించకుండా తీసుకోవడం మంచిది. ఇక్కడ అన్ని రకాల పండ్లు ఫైబర్ ను కలిగి ఉంటాయి. కానీ స్మూతీలలో ఇవి తొలగించబడుతాయి. కావున స్మూతీ ఆలోచన కలిగి ఉంటే, అందులో సగం జ్యూస్ , సగం చల్లని నీళ్ళు జోడించడం ద్వారా ఎక్కువసేపు కడుపును చల్లగా ఉండేలా చూసుకోవచ్చు. 4.వేయించిన మాంసం :వేసవి అంటేనే లాన్ లో కుటుంబసభ్యులతో గడపడం, బార్బేక్యూ(మాంసం వేసే పొయ్యి) లతో మాంసం వండుకుని తినడం వంటివి ఎక్కువగా చేస్తుంటారు. లేదా రెస్టారెంట్స్ లో కూడా వీటిని ఎక్కువగా తీసుకుంటుంటారు. ఇవి వేసవిలో మంచిది కాదు. కానీ తినాల్సిన పక్షంలో ఆరోగ్య సంబంధ వంట మూలికలు జోడించడం , లేదా కొంత విరామంతో పండ్లను తీస్కోవడం ద్వారా మీ బార్బేక్యూ ను ఆనందించవచ్చు.ప్లేట్ నిండా ఆరోగ్యకరమైన సలాడ్స్, కూరగాయలతో ఉండడం ఆరోగ్యానికి మంచిది. కానీ వీటిపై వేసే సాస్ గురించిన ఆలోచన కూడా చేయండి. సాస్ లో ఎక్కువ మోతాదులో క్రొవ్వు పదార్ధాలు, చక్కెరలు మరియు కాలరీలతో నిండి ఉంటాయి. కావున ఈ సాసులకు బదులుగా ఆలివ్ ఆయిల్ ఉపయోగించడం ఎంతో మంచిది. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కడుపు అసౌకర్యానికి గురికాకుండా చూస్తుంది. 6.నాణ్యతా పరమైన మాంసాన్నే తీసుకోండి:వేసవిలో మాంసం తీసుకోవడం కూడా ముఖ్యమే కానీ సమయానుసారం అప్పుడప్పుడు తీసుకోవాలి. ఎప్పుడు మాంసం తాజాగా ఉ ండేలా చూసుకోవాలి. నిలువ ఉంచిన మాంసం ఆరోగ్యానికి మంచిది కాదు. మరియు మాంసంలో ఆరోగ్య సంబంధమైన మూలికలు ఉండేలా చూసుకోవడం మంచిది . మాంసాన్ని ఎక్కువగా తీసుకోకుండా, బదులుగా చేపలు తీసుకోవడం మంచిది. మాంసాహారం తీసుకునేటప్పుడు పండ్లను కూడా ఆహార ప్రణాళికలో భాగంగా చూసుకోవడం సూచించడమైనది.8. సలాడ్స్ ను మీరే తయారుచేయండి:కేవలం పండ్లు, కూరగాయలు, ఐస్ వంటివే కాకుండా సలాడ్లు కూడా మీ ఆహారప్రణాళికలో భాగంగా చేర్చుకోవడం ఉత్తమం. ముఖ్యంగా గ్రిల్ చేసిన కాయగూరలు, అందులో గ్రిల్ చేసిన ఆస్పరాగస్, లేదా బేక్ చేసిన గుమ్మడికాయ స్క్వాష్ వంటివి సలాడ్స్ కు సరికొత్త రుచులను అందాన్ని తెస్తాయి. మరియు మాంసాహార ప్రియులు సాల్మన్ చేపలు లేదా మాంసాన్ని గ్రిల్ చేసి ఆరోగ్యకర కొవ్వు పదార్థాలైన ఆలివ్ ఆయిల్ వంటివి జోడించడం ద్వారా తీసుకోవచ్చు. 9. చేపలను ఎక్కువగా తినండి:నిజం , చేపలలో ప్రోటీన్ నిల్వలు ఎక్కువగా ఉంటాయి. మరియు మాంసంకన్నా చేపలు అన్నివిధాలా శ్రేయస్కరమని వైద్యులు కూడా సూచిస్తుంటారు. వారానికి రెండు సార్లు చేపలు తీసుకోవడం ఆరోగ్యానికి కూడా ఎన్నో విధాలుగా మేలు. పార్స్లీ ఆకులు లేదా కొత్తిమీర, తెల్లగడ్డ, అల్లం, లెమన్ వంటి ఆరోగ్యకర పదార్ధాలు జోడించడం ద్వారా అదనపు రుచులను ఆస్వాదించవచ్చు.

## వేరీ ఇంట్రస్టింగ్..అమెరికాలో అల్లం టీ అమ్మి 227 కోట్ల సంపాధన..!!



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎన్): సాధారణంగా మనం తల నొప్పి ఉన్నప్పుడు ,బాగా మత్తుగా ఉన్నప్పుడు వేడివేడిగా ఒక కప్పు అల్లం టీ త్రాగితే ఎలాంటి మజా వస్తుందో మనందరికి తెలిసిందే. అల్లం టీ అంటే తెలియని వారు ఉండరు. అలాంటి టీ ఒక్కసారి త్రాగితే ఎంతటివారైన ఫిదా కావాల్సిందే. అయితే మనం తయారు చేసే అల్లం టీకి ఆ అమెరికా దేశం మహిళ ఫిదా అయిపోయింది. దీంతో ఆ టీని తన స్వదేశంలో తాను ఉంటున్న ప్రాంతంలో తయారు చేసి అమ్మి కొన్ని కోట్లను గడించింది.వివరాల్లోకి వెళ్తే.ఆమె పేరు బ్రూక్ ఎడ్డీ. అమెరికాలోని కొలరాడో రాష్ట్రంలో నివాసముంటుంది.ఆమె 2002 సంవత్సరంలో మహారాష్ట్రలో స్వాధ్యాయ్ పరివార్ అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇండియాకు వచ్చింది.అయితే ఆమె స్వతహాగా సామాజిక సేవకురాలు. అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని వాలంటీర్గా తన వంతు సేవ చేస్తుంటుంది. అయితే అలా ఇండియాకు వచ్చిన ఈమెకు మన అల్లం టీ బాగా నచ్చేసింది. దీంతో తన సొంత దేశానికి వెళ్లాక తాను ఉంటున్న ప్రాంతంలో అల్లం టీని తయారు చేసి అమ్మడం మొదలు పెట్టింది.అలా బ్రూక్ ఎడ్డీ టీ తయారు చేయడం ఏమో గానీ మన అల్లం టీ అక్కడి దేశ వాసులకు పిచ్చ పిచ్చగా నచ్చేసింది. దీంతో ఎడ్డీ వ్యాపారం బాగానే సాగింది. అలా ఆమె ఏకంగా టీ అమ్మడం ద్వారా 35 మిలియన్ అమెరికన్ డాలర్లు (దాదాపుగా రూ.227 కోట్లు) సంపాదించింది.అయితే ఇక్కడ ఇంట్రస్టింగ్ ఏమిటంటే అంత సంపాదించినా ఆ మొత్తాన్ని ఆమె అట్టే తన దగ్గర పెట్టుకోలేదు. తాను సమాజ సేవ చేస్తుంది కనుక గీత (ఉతిలవ, ఎనిజజాతీతీవ, జజీవఽజితిలినిని) పేరిట ఒక ట్రస్ట్ను ఏర్పాటు చేసింది . దాని ద్వారా భారతదేశంలో ఉన్న పేదలకు సహాయం చేస్తోంది.తాను ఇండియా నుంచి చాలా నేర్చుకున్నానని, అందుకే ఆ జ్ఞానం వల్ల వచ్చిన డబ్బును తిరిగి వారి బాగు కోసమే వాడుతున్నానని ఆమె గర్వంగా చెబుతోంది. ఆమె ఇలా చేస్తున్నందుకు మనం ఆమెను కచ్చితంగా అభినందించాల్సిందే..!

## వేసవిలో పెరుగుతో ఎన్నో ప్రయోజనాలు



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎన్): వేసవిలో ఆరోగ్యాన్ని కవచంలా కాపాడే పెరుగును వరంగా భావించవచ్చు. పెరుగు వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. పెరుగులో కాల్షియం అధికంగా ఉంటుంది. దీనివల్ల ఎముకలు గట్టిపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యలు ఉండవు. వేడి వేడి అన్నంలో పెరుగు కలుపుకుని తింటే విరేచనాలు తగ్గుతాయి. జిగట విరేచనాలతో బాధపడేవారు పెరుగులో కొంచెం మెంతులు కలుపుకుని తింటే మంచి ఫలితం ఉంటుంది.శరీరంలో నీరు చేరినవారు పెరుగును ఎక్కువగా తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అల్సర్తో బాధపడేవారు పెరుగు తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది.

## ఆలూమటర్ గ్రేవీ రెసిపీ: ఇంట్లోనే ఆలు బఠానీ రెసిపీని ఎలా తయారు చేయాలి?



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎన్): పంజాబ్ రాష్ట్రం నుండి వచ్చిన ఆలు మటర్ గ్రేవీ ఒక ఫేమస్ వంటకం. ఇది కేవలం పంజాబ్ లోనే కాకుండాఉత్తర భారతదేశంలోని అన్ని ప్రాంతాల లో ప్రాముఖ్యం పొందింది. మటర్ఆలుమటర్ గ్రేవీ ని ముఖ్యంగా రొటీస్ తో మరియు రైస్ కి సైడ్ డిష్ గా తయారుచేస్తారు. దీనిని ఆలో, బఠానీలను కొన్ని టమోటా లతో మరియు కొన్ని మసాలాలతో కలిపి ఈ రెసిపీ ని తయారుచేస్తారు. తరువాత దీనిని ప్రెషర్ కుక్కర్ లో ఉడికించి బాగా ఉడికిన తరువాత కొత్తిమీర ఆకుల తో గార్నిష్ చేస్తారు అంతే అందరికి ఎంతో ఇష్టమైన ఆలు మటర్ గ్రేవీ రెడీ!అంతేకాకుండా, ఆలు మటర్ గ్రేవీ లో మనందరం ఎంతో ఇష్టపడే బంగాళదుంపలు మరియు బఠానీలను కలిగి ఉంటుంది. సిల్కీ మరియు స్పైసి రిచ్ గ్రేవీతో పాటు తీపి ని అందించే బఠాణీ మరియు బంగాళాదుంప ని ప్రతి ఒక్కరూ మరింత కావాలని అడిగి మరీ తింటారు.ఆలు మటర్ గ్రేవీ సాధారణంగా రెస్టారెంట్ల లో ఎక్కువగా సర్వ్ చేస్తుంటారు. కానీ మీరు కూడా మీఇంటిలో ఈ వంటకాన్ని ప్రయత్నించాలనుకుంటే, ఆ వీడియోను చూసి చిత్రాలతో సహా స్టెప్ బై స్టెప్ ఎలా చేయాలో నేర్చుకోండి. 1.మొదట ఒక పాన్ ని తీసుకొని ఒక టేబుల్ స్పూన్ నూనెని జతచేసి వేడిచేయండి.2. ఇప్పుడు తరిపించిన ఉల్లిపాయలను జోడించండి.3. వాటిని బంగారు గోధుమ రంగులోకి మారేంతవరకు వేయించండి.4. ఇప్పుడు కట్ చేసుకొని సిద్ధంగా ఉంచిన టమోటాలను జోడించండి మరియు ఒక నిమిషం పాటు బాగా కలపండి.5. దానికి తురుముకున్న అల్లం మరియు 4 వెల్లుల్లి పాయలను కలపండి.6. ముందే తరిగిన మిరపకాయలను వేసి, ఒక నిమిషం పాటు బాగా కలపండి.7. టమోటాలు చర్మం ఊడిపోవడం ప్రారంభమవుతుంది.8. ఇప్పుడు దీనిని 10 నిమిషాల పాటు చల్లారనివ్వండి.9. ఇంతలోపు, శుభ్రంగా కడిగిన 3 బంగాళాదుంపలను తీసుకొని పైన వున్న తొక్కుని తొలగించండి.10. అంతేకాక, వాటిని చిన్న చిన్న ముక్కలుగా క్యూబ్ ల కట్ చేసుకొని వీటిని పక్కన పెట్టుకోండి.11. ఇప్పుడు ఒక మిక్సర్ జార్ తీసుకొని పైన వేయించి ఉంచిన టమోటా మిశ్రమాన్ని నింపండి12. ఒక మృదువైన పేస్ట్ వచ్చేదాకా దీనిని గ్రైండ్ చేసుకొని దానిని పక్కన పెట్టుకోండి.13. ఇప్పుడు, 2 టేబుల్ స్పూన్ల నూనెను ఒక వంట పాత్రలో తీసుకొని వేడి చేయండి.14. దానికి జీరాని కూడా జోడించి కాసేపు వేడి అవడానికి అనుమతించండి.15. ఈ మిశ్రమానికి ఇందాక కట్ చేసుకొని ఉంచుకున్న బంగాళదుంపలను వేసి బాగా కలపండి. దీనిని16. కాసేపటి తరువాత గ్రైండ్ చేసుకున్న పేస్ట్ వేసి బాగా కలపాలి.17. ఇప్పుడు ఉప్పు మరియు పసుపు పొడిని కూడా జత చేయండి.18. తరువాత ఎర్ర కారం పొడి మరియు ధనియ పొడి మిగిలిన మసాలాలు జతచేసి బాగా కలపండి.19. ఆకుపచ్చ బఠానీలను వేసి మళ్ళీ కలపాలి.20. ఇంకా, ఒక కప్పు నీటిని కలపండి.21. మూత మూసివేయండి మరియు 3 విజిల్స్ వరకు ఉడికించండి.22. 3 విజిల్స్ వచ్చిన తర్వాత గ్యాస్ ని ఆపేసి, ప్రెషర్ తగ్గేవరకూ ఉండనివ్వండి.23. ఇప్పుడు, మూత తెరిచి గరం మసాలా మరియు జీరా పొడిని దానిపై చల్లండి.

## కర్ణాటక స్టైల్ వంకాయ రైస్ చేయటం ఎలా ? వాంగీ బాత్ తయారీ



వాంగీ భాట్ లేదా వంగీ బాత్ ప్రపంచంలోనే అన్నిటికన్నా రుచికరమైన బియ్యపు వంటకం, ఇది మన చేతుల్లో పడటం నిజంగా చాలా అదృష్టం. పైగా ఈ సాంప్రదాయపు కర్ణాటక స్టైల్ వంకాయ రైస్ రెసిపి ఎంత సులభంగా చేయొచ్చో మనకిప్పటికీ ఆశ్చర్యం కలిగించే విషయమే!వంకాయ-పోషకవిలువలకి,యాంటీఆక్సిడెంట్ లక్షణాలకి ప్రసిద్ధి. దీన్ని అన్నంతో కలపటం పొట్టకి అలాగే ఆరోగ్యానికి కూడా చాలా రుచికరమైన పండగలాంటిది. ఇది ఒక ఆరోగ్యకరమైన కడుపునిండే మంచి బ్రేక్ ఫాస్ట్ వంటకం.వాంగీ బాత్ లో ఈ రెసిపి కోసమే ప్రత్యేకంగా వాడే భారతీయ దినుసుల సువాసనలన్నీ దేనికవి అందంగా అమరిపోతాయి. వేయించిన సెనగపప్పు, మినపప్పు, అలాగే దినుసులైన లవంగాలు, ఏలకులు, దాల్చినచెక్క, వాటితో మెంతులు, ధనియాల కలయిక అన్నీ కలిపి ఈ వంటకానికి మాటల్లో చెప్పలేని రుచిని అందిస్తాయి.అన్నం మెత్తదనం, వంకాయల రుచి కలిసి ఈ రెసిపికి ప్రత్యేకమైన ఫ్లేవర్ కలిగించటంతో, అందరూ మెచ్చే మేటి బియ్యం వంటకాలలో ఇది ప్రసిద్ధి అనటంలో ఏ సందేహం లేదు.ప్రాచీనకాలంలో మన ఇంటి కూరల్లో దాదాపు ప్రతిరోజూ వాడుకోటం మొదలుపెట్టినప్పటి నుంచీ వంకాయలు లేదా బైంగన్స్ మన సంస్కృతిలో భాగమైపోయాయి. మీకు నచ్చినా లేకున్నా దాని నుంచి దూరం అయితే పోలేరు, అదే వంకాయ కూర తినకుండా కంచం ముందునించి లేవనివ్వే తల్లిదండ్రులు ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు.మీకు నచ్చినా లేకపోయినా ఇటీవల పరిశోధనల్లో ఈ వంకాయలు లేదా ఎగ్ ప్లాంట్స్ లో ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు ఉండి,మీ వయస్సు మీరకుండా చేసి, ఎక్కువ ముఖ్య పోషకాలన్నిటినీ అందిస్తాయి. అందుకే ఈ రెసిపి మీ ఇంట్లో ప్రయత్నించి ఎలా వస్తుందో చూడటానికి ఈ కారణాలు చాలు కదా!కిందకి వెళ్లి వీడియో సూచనలు,అలాగే బొమ్మలతో సూచనలు చదవండి. వచ్చే ఆదివారం భోజనంలో ఇదే మీ స్టార్ రెసిపి కావచ్చు. హాయిగా ఆనందించండి!స్టెప్ బై స్టెప్ – వాంగీ బాత్ ను ఎలా తయారుచేయాలి1. ఒక బౌల్ తీసుకుని బియ్యం వేయండి.2. నీళ్ళు పోసి బాగా కడగండి.3. కుక్కర్ తీసుకుని ఆ బియ్యాన్ని అందులో వేయండి.4. నీరు పోయండి.5. 3 విజిల్స్ వచ్చాక కుక్కర్ ఆపండి.6. అన్నాన్ని ఒక పక్కన పెట్టుకోండి.7. వంకాయలు తీసుకుని సన్నగా ముక్కలు తరగండి.8. అన్ని ముక్కలను ఒక బౌల్ నీళ్లలో వేయండి.9. ఒక పెనం తీసుకోండి.11. మినప్పప్పు,జీలకర్ర, సెనగపప్పు, నువ్వులు, మెంతులు, లవంగాలు, ధనియాలను వేయండి.12. అన్నిటినీ కలపండి.13. ఎండుమిర్చి, తురిమిన కొబ్బరి వేసి మళ్ళీ కలపండి.14. కొబ్బరి మరియు ఇతర దినుసుల వాసన తెలిసేదాకా పొడిగా అన్నిటినీ వేయించండి.15. 3–4 నిమిషాలపాటు చల్లబడనివ్వండి.16.అన్ని దినుసులను మిక్సీలో వేయండి.17. పొడి అయ్యేవరకూ మిక్సీ పట్టండి18. పెనం తీసుకోండి.19.నూనె, ఆవాలు, మినపప్పు, సెనగపప్పు, కరివేపాకు, పసుపు, వంకాయలు వేసి నిమిషంపాటు కలపండి.20.చింతపండు రసం,బెల్లం వేసి బాగా కలపండి.21. ఉప్పు వేయండి.22. అన్నిటినీ కలిపి 2–3 నిమిషాలు ఉడకనివ్వండి.23. దినుసుల మిశ్రమాన్ని వేసి బాగా అన్నిటినీ కలపండి.24. మూతపెట్టి 2–3 నిమిషాలు ఉడకనివ్వండి.25. మూత తీసి వంకాయలను కలపండి.26.అన్నం వేసి బాగా కలపండి27. కొత్తిమీరతో అలంకరించి బౌల్ లోకి తీసుకోండి.28.మీకు నచ్చిన పచ్చడి లేదా పెరుగుతో వడ్డించండి.

## ప్రకాశవంతమైన చర్మాన్ని పొందటం కోసం ఆరెంజ్ మీకు ఏ విధంగా సహాయం చేయగలదు ?

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎన్): ఆరెంజ్లో యాంటిఆక్సిడెంట్లు, కొన్ని ముఖ్యమైన ఖనిజాలు ఽ ఇతర విటమిన్లను కలిగి ఉంటాయి. కానీ అది మీ ఆరోగ్య ప్రయోజనాలనే కాకుండా, మీ అందంను మెరుగుపర్చడంలో కూడా సహాయపడగలవని మీకు తెలుసా? అవును, మీరు సరిగ్గానే చదివారు! ఈ ఆరెంజ్లను యవ్వనమైన ఽ అందమైన చర్మమును పొందేందుకు ఫేస్ మాస్కు/ప్యాక్ల రూపంలో ఉపయోగించవచ్చు.స్కిన్ టాన్, బ్లేమిషేస్, డ్రై స్కిన్ మొదలైన వంటి కొన్ని సాధారణ చర్మ సమస్యలు మనకు ఎదురవుతూ ఉన్నాయి. ఈ సమస్యలన్నింటి కోసం మీకు ఉన్న అద్భుతమైన పరిష్కారం 'ఆరెంజ్', దీనిని ఈ వేసవి కాలంలో మీరు ఒక్కసారి ప్రయత్నించండి. సాధారణ సిట్రిక్ పండులా ఉండే వాటిలో, నారింజను ఈ వేసవిలో మీరు సులభంగా గుర్తించవచ్చు, కాబట్టి, మీరు కావాలని కోరుకున్న వాటిని, సరైన సమయంలో అందిపుచ్చుకోవడంలో మటుకు ఆలస్యం చెయ్యవద్దు, బాహ్యంగా ఉన్న మీ చర్మ సౌందర్యాన్ని సంరక్షించడం కోసం నారింజను ఉపయోగించడం మర్చిపోవద్దు.ఇప్పుడు, మీరు వాటిని ఎలా ఉపయోగించాలో అని ఆశ్చర్యపోతున్నారా ? చింతించకండి. ఈ వ్యాసం, నారింజ వల్ల కలిగే చర్మ ప్రయోజనాల కోసం మీకు పూర్తి మార్గదర్శిని అందిస్తుంది. అలాగే మీకు అందమైన ఽ దోషరహితమైన చర్మమును పొందడానికి ప్యాక్లు, మాస్క్ రూపంలో వీటిని ఎలా ఉ పయోగించుకోవాలో అనే విషయాన్ని తెలియజేస్తుంది.ప్రకాశవంతమైన చర్మాన్ని పొందటం కోసం ఆరెంజ్ మీకు ఏ విధంగా సహాయం చేయగలదు ? 1. ప్రకాశవంతమైన చర్మం కోసం :ఈ నారింజలో ఉండే విటమిన్ సి ఽ యాంటీ ఆక్సిడెంట్లు మీ చర్మాన్ని ప్రకాశవంతంగా ఉ ంచడానికి సహాయం చేస్తుంది. ఆరోగ్యకరమైన, మృదువైన చర్మాన్ని పొందడం కోసం నారింజను వినియోగించడం మీకు బాగా సహాయపడుతుంది. చర్మం ప్రకాశించేలా ఉంచడానికి బాహ్యంగా నారింజను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు చూద్దాం.దీని కోసం, తేనెను తురిమిన నారింజ రసముతో బాగా కలపాలి. మీ ముఖం మీద ఈ మిశ్రమాన్ని అప్లై చేయండి. ఆ ప్యాక్ బాగా ఆరేలా 15 నిముషాల పాటు అలానే వదిలేసి, ఆపై మీ ముఖాన్ని శుభ్రంగా కడిగి, మీ ముఖాన్ని పొడిగా ఉంచండి. మంచి ఫలితాల కోసం దీన్ని వారంలో రెండుసార్లు ప్రయత్నించండి. ప్రకాశవంతమైన చర్మాన్ని పొందటం కోసం ఆరెంజ్ మీకు ఏ విధంగా సహాయం చేయగలదు ? 2. పొడి చర్మాన్ని నివారించడం కోసం :మీరు పొడి చర్మాన్ని కలిగి ఉంటే, ఈ సాధారణ ఆరెంజ్ ఫేస్ ప్యాక్తో మీ సమస్యను దూరం చేసుకోవచ్చు. దీనిని ఒక యాంటీ ఏజింగ్ మాస్క్గా కూడా ఉ పయోగించవచ్చు.నారింజ రసం : 2–3 టేబుల్ స్పూన్లసోర్ క్రీమ్ : 1 టేబుల్ స్పూనుపైన చెప్పిన అన్ని పదార్థాలను బాగా కలిపి, మెత్తని పేస్ట్ చేయండి.

## చింతకాయ చికెన్ తయారీ..

హైదరాబాద్ , (ఎ.ఎం.ఎన్): కావలసినవి: చికెన్– అరకిలో, టొమాటో– ఒకటి,ఉల్లిపాయ– ఒకటి, పచ్చిమిర్చి –ఎనిమిది, పచ్చిచింతకాయ గుజ్జు– ఐదు టేబుల్స్పూన్లు, అల్లంవెల్లుల్లి పేస్టు– రెండు టేబుల్స్పూన్లు, పసుపు, లవంగాల పొడి– ఒక్కొక్కటి పావు టీస్పూను చొప్పున, కారం – అరటేబుల్స్పూను, ఉప్పు–తగినంత, నూనె– తగినంత, కొత్తిమీర– సరిపడా.తయారీవిధానం: పాన్లో నూనె వేడిచేయాలి. అందులో పచ్చిమిర్చి, ఉ ల్లిపాయముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగించాలి. తర్వాత అందులో అల్లంవెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయే వరకూ వేగనివ్వాలి. సన్నగా తరిగిన టొమాటో ముక్కలు, పచ్చిచింతకాయ గుజ్జు ఈ మిశ్రమంలో వేసి ఒక కప్పు నీళ్లు కూడా పోయాలి. తర్వాత చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి, కూరలోని నీళ్లు ఆవిరయ్యేంతవరకూ సన్నని మంటపై ఉడికించాలి. కూర రంగు మారేవరకు స్టవ్ మీద ఉంచాలి. తర్వాత సన్నగా తరిగిన కొత్తిమీరను చల్లాలి. వేడి వేడి అన్నంతో ఈ కూరను తింటే ఎంతో బాగుంటుంది.

# సినిమా

## కొత్త సినిమాల్లో పాత జోడీలు

సినిమా హిట్టా పట్టా అనేది కథ,కథనం, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు ఇలా అన్ని అంశాలపై ఆధారపడి ఉంటుంది. వీటితోపాటుగా నటనలో కథానాయకుడు, కథానాయికల ఎంపికా కీలకమే. వారి ప్రతిభ కూడా సినిమా జయాపజయాలుపై ఆధారపడివుంటుంది. అందుకే దర్శక, నిర్మాతలు జాగ్రత్తలు తీసుకుంటుంటారు. కోస్టార్‌తో కెమిస్ట్రీ కుదిరితే ఇద్దరూ నటనలో ఆకట్టుకుంటారు. అందుకే రిపీట్ జోడీలను దర్శకులు ఎంపిక చేస్తుంటారు. నాడు-నేడు, పాత-కొత్తతరం నటీనటులు ఈ ఒరవడిని కొనసాగిస్తున్నారు. పాతతరంలో శ్రీదేవి, కృష్ణకుమారి, జమున, వాణిశ్రీ, జయసుధ, జయప్రదలతో ఎన్టీఆర్, ఎన్టీఆర్, కృష్ణ ఎక్కువ సినిమాల్లో నటించారు. ఆ తర్వాత కృష్ణంరాజు, శోభన్‌బాబు కూడా నటించారు. ఆ తర్వాత చిరంజీవి, బాలకృష్ణ రాధిక, రాధా, సుహాసిని, విజయశాంతిలతో నటించారు. వెండితెరపై హిట్ అయిన జోడీలను మళ్లీ మళ్లీ చూడాలని ప్రేక్షకులు కూడా కోరుకుంటారు. కథ కుదరటం, ఇద్దరి డేట్స్ సెట్ అయ్యి వెంటనే రిపీట్ అయిన జోడీలు చాలానే ఉన్నాయి. ఎన్నో ఏళ్లకు గానీ రిపీట్ అయ్యే జోడీలూ ఉన్నాయి. నందమూరి బాలకృష్ణతో విజయశాంతి, రమ్యకృష్ణ, సిమ్రాన్ ఎక్కువ సినిమాలు చేశారు. కెరీర్‌లో కొత్త హీరోయిన్లతో ఆయన జతకడుతున్నారు. అలా కొన్నేళ్ల తర్వాత రిపీట్ అవుతున్న జోడీల గురించి తెలుసుకుందాం.దాదాపు పద్దెనిదేళ్ల తర్వాత హీరో హీరోయిన్లుగా చిరంజీవి, త్రిష స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. వీరిద్దరూ కలిసి నటించిన తొలి సినిమా 'స్టాలిన్' 2006లో విడుదలైంది. ఆ తర్వాత మళ్లీ వీరిద్దరూ నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. బింబిసార ఫేమ్ వశిష్ఠ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. భీమవరం దొరబాబు పాత్రలో చిరంజీవి నటిస్తున్నారు. సిస్టర్ సెంటిమెంట్‌తోపాటు ఫ్యాంటసీ ఎలిమెంట్స్ కూడా ఈ కథలో ఉంటాయని సమాచారం.

రాజేంద్రప్రసాద్-అర్చన కలిసి నటించిన 'లేడీస్ టైలర్' చిత్రం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. 1986లో విడుదలైన ఈ రొమాంటిక్ కామెడీ ఫిల్మ్ తర్వాత మళ్లీ మరో సినిమా చేయలేదు. 38 ఏళ్ల తర్వాత ఇప్పుడు 'షష్ఠిపూర్తి' చిత్రంలో కలిసి నటిస్తున్నారు. వీరితోపాటుగా రూపేష్, ఆకాంక్షసింగ్ లీడ్‌రోల్స్‌లో, అచ్యుత్‌కుమార్, శకుంతల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పవన్‌ప్రభ దర్శకత్వం వహిస్తున్నారు. లేడీస్‌టైలర్, షష్ఠిపూర్తి సినిమాలకు ఇళయరాజా సంగీతాన్ని అందించారు. కుటుంబ విలువలు, అనుబంధాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపేష్ నిర్మించారు.

మలయాళ సిల్వర్ స్క్రీన్‌పై మోహన్‌లాల్, శోభనల జోడీ సూపర్‌హిట్. 'ఆవిడతే పోలే ఇవిడెయుమ్' (1985) సినిమాలో మొదటిసారి వీరిద్దరూ జతకట్టారు. ఆ తర్వాత మణిచిత్ర తాళు, నాడోడిక్కట్టు వంటి హిట్ సినిమాలు 50కిపైగా స్క్రీన్ షేర్ చేసుకున్నారు. 1994లో విడుదలైన మలయాళ చిత్రం 'తేన్మావిన్ కొంబాట్'లోనూ నటించారు. మోహన్‌లాల్ 360వ చిత్రంలో శోభన కలిసి నటించిన చిత్రం 56వది.దాదాపు పాతికేళ్ల క్రితం తమిళ చిత్రం 'పూవెల్లామ్ కేట్టుప్పార్' (1999)లో తొలిసారి సిల్వర్‌స్క్రీన్‌పై సూర్య, జ్యోతిక కనిపించారు. ఆ తర్వాత 'ఉయిరిలే కలందదు, పేరళగన్, కాక్క కక్క, మాయావి వంటి సినిమాల్లో నటించి హిట్ జోడీగా నిలిచారు. 2006లో 'సిల్లున్ను ఒరు కాదల్' సినిమాలో నటించారు. విడుదలైన తర్వాత రియల్‌లైఫ్ జోడీ కూడా అయ్యారు. 18 సంవత్సరాల తర్వాత అంజలీమీనన్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు.రామ్‌చరణ్-కియారా అద్వానీ కలిసి నటించిన చిత్రం 'వినయ విధేయ రామ'. గేమ్‌ఛేంజర్‌లోనూ వీరిద్దరూ కలిసి నటించారు.'లవ్‌స్టోరీ'లో నటించిన నాగచైతన్య-సాయిపల్లవి జంట 'తండేల్' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచాయి. 'వెంకీమామ'లో నాగచైతన్య, రాశీఖన్నా జంట 'థ్యాంక్యూ'తో మెప్పించింది. నాని-కీర్తిసురేష్ 'నేను లోకల్' సినిమాతో జంటగా నిలిచి 'దసరా'తో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టారు. ఖుషీతో జట్టు కట్టిన విజయ్‌దేవరకొండ-సమంత 'మహానటి'తో అలరించారు.



కథానాయిక త్రిష అజిత్ సరసర 'విడాముయర్చి', మోహన్‌లాల్‌తో 'రామ్', కమల్‌హాసన్‌తో 'థగ్‌లైఫ్', టొవినో థామస్‌తో 'ఐడెంటిటీ' చిత్రాల్లో నటిస్తున్నారు. పెళ్లి తర్వాత వరుస సినిమాలతో నయనతార దూసుకెళుతున్నారు. షారుక్‌ఖాన్ సరసర 'జవాన్'లో నటించగా ఘన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత ఇరైవన్, అన్నపూరణిలతో అలరించారు. నయనతార, మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'టెస్ట్'. 2005లో తెరంగ్రేటం చేసిన తమన్నా సినిమాలతోనే కాకుండా వెబ్‌సిరీస్‌లతోనూ అలరిస్తున్నారు. భోళాశంకర్, బాంద్రా, జీ కర్దా, అఖిరీ సచ్ వెబ్‌సిరీస్‌లలో మెప్పించారు. 'బాక్' చిత్రం అలరించింది. కాజల్ అగర్వాల్ 'భగవంత్‌కేసరి'లో బాలకృష్ణతో కలిసి పనిచేశారు. భారతీయుడు 2లో కమల్‌హాసన్‌తో కలిసి నటించారు.సత్యభామతో అలరించారు. అనుష్కశెట్టి 2020లో వచ్చిన 'నిశ్శబ్దం' తర్వాత 'మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి'లో నటించారు.

అనుష్కశెట్టి 2020లో వచ్చిన 'నిశ్శబ్దం' తర్వాత మూడేళ్లపాటు గ్యాప్ తీసుకున్నారు. నవీన్‌పోలిశెట్టితో కలిసి 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'లో నటించారు. క్రిష్ దర్శకత్వంలో 'ఘాటి', మలయాళంలో రోజిన్ థామస్ డైరెక్షన్‌లో 'కథనార్'లో నటించారు. నాగార్జునతో కలిసి పలు సినిమాల్లో నటించిన రమ్యకృష్ణ 'బంగార్రాజు'తో సరికొత్త హిట్‌ను అందుకున్నారు.

కొడుకులు దిద్దిన కాపురంలో సీనియర్ నటుడు కృష్ణతో కలిసి నటించిన విజయశాంతి ఆయన తనయుడుతో కలిసి 'సరిలేరు నీకెవ్వరు' సినిమాలో నటించారు. నందమూరి కళ్యాణ్‌రావ్‌తో కలిసి 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాలో తల్లిగా నటించారు. 22 సంవత్సరాల తర్వాత ఆమె వెండితెరపై మెరుస్తున్నారు.



## రూపాన్ని బట్టి మనుషుల్ని అంచనా వేయడం సరైంది కాదు

శారీరక రూపాన్ని బట్టి మనుషుల్ని అంచనా వేయడమనేది సరియైన ఆలోచన కాదని ప్రముఖ నటి నిత్యామేనన్ పేర్కొన్నది. ప్రస్తుతం ధనుష్ తో ఇడ్లీ కడై అను సినిమాలో షూటింగ్ ఆమె బిజీగా ఉన్నారు. తన రూపాన్ని మార్చుకోమని ఎంతో మంది విమర్శించారని తెలిపారు. "పాఠశాల, కళాశాల రోజుల నుంచే నా జుట్టుతో ఎప్పుడూ సమస్య ఉండేది. నా మొదటి సినిమా చేస్తున్నప్పుడు కొందరు "ఈ జుట్టు ఏమిటి? ఇది చాలా వింతగా ఉంది" అని అన్నారు. కానీ ఇప్పుడు అందరూ ఈ రింగుల జుట్టునే ఇష్టపడతారు. కానీ ఆ రోజుల్లో ఇది అందరికీ ఓ వింతలా కనిపించింది. మీరు చాలా పొట్టిగా, లావుగా, మీ కనుబొమ్మలు పెద్దవిగా ఉన్నాయి'.. ఇలాంటి మాటలు కూడా నాకు ఎదురయ్యాయి. ఈ మాటలు నన్ను చాలా ప్రభావితం చేస్తుంటాయి. ప్రభావితం చేయాలి కూడా. అప్పుడే మీరు ఆ సవాళ్లను ఎదుర్కొగలరు. కానీ ఎన్ని విమర్శలు ఎదురైనా ఎప్పుడూ నా రూపాన్ని మార్చుకోవడానికి ప్రయత్నించలేదు. నాలాగే ఉండి నేనేంటో నిరూపించుకోవాలనుకున్నానని" పేర్కొన్నారు.

## నంగా 'పోలీస్ వారి హెచ్చరిక' ఆడియో లాంచ్ ఈవెంట్

హైదరాబాద్ బ్యూరో : అభ్యుదయ దర్శకుడు బాబ్జీ రూపొందించిన లేటెస్ట్ ఎంటర్‌టైనర్ """పోలీస్ వారి హెచ్చరిక """!. తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత బెల్లి జనార్థన్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 12న అనగా శనివారం నాడు ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ ని అతిధుల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ ఈవెంట్ లో తనికెళ్ళ భరణి మాట్లాడుతూ "నేను గతంలో బాబ్జీ తో కలిసి పని చేశాను. కానీ ఈ చిత్రంలో ఔట్ డోర్ లో ఉండటం వల్ల చేయలేకపోయాను. కానీ బాబ్జీ తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ కి వచ్చాను. ఈ సినిమా కంటెంట్ గురించి విన్నాను. ఆ కంటెంట్ విన్నాక ఈ సినిమాని కచ్చితంగా సపోర్ట్ చెయ్యాలి అనిపించింది. అంత బాగుంది. ఈ సినిమా కంటెంట్ పై నాకు నమ్మకం ఉంది. ఈ సినిమాని తప్పకుండా మీరు ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అని అన్నారు.తమ్మా రెడ్డి భరద్వాజ మాట్లాడుతూ సమాజంలో జరిగే చెడులను ప్రశ్నించే సినిమాలు రావాలి. ఈ సినిమా కూడా అలాంటి కోవకే చెందిన సినిమా. గతంలో ఎన్టీఆర్,



సూపర్ స్టార్ కృష్ణ , మోహన్ బాబు లాంటి నటులు ఎర్ర జెండాను పట్టుకొని కమ్యూనిస్ట్ అంశాలతో చక్కటి సందేశాత్మక చిత్రాలు తీశారు. ఆ సినిమాలను జనాలు ఎంతగానో ఆదరించారు. ఇప్పుడు బాబ్జీ అలాంటి ఆశయాలతో ఈ సినిమా చేశారు. విలువలతో కూడిన సందేశాత్మక సినిమాలను కచ్చితంగా మనం సపోర్ట్ చెయ్యాలి. ఇలాంటి సినిమాని అందిస్తున్నందుకు డైరెక్టర్ బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్దన్ కి అభినందనలు తెలుపుతున్నాను " అన్నారు .!! జయసుధ మాట్లాడుతూ " బాబ్జి సినీ పరిశ్రమ లోకి వచ్చినప్పటి నుంచి నాకు బాగా పరిచయం . చాలా అద్భుతమైన డైరెక్టర్.. ఇప్పుడు వాళ్ళ అబ్బాయితో ఈ సినిమా తీశారు. సినిమా కంటెంట్ చాలా బాగుంది. ఈ సినిమా పాటలు విన్నాను. వినసొంపుగా చాలా బాగున్నాయి. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నాను. డైరెక్టర్ బాబ్జీ గారికి, నిర్మాత బెల్లి జనార్దన్ కి ఆల్ ది బెస్ట్ " అని అన్నారు.ఇక ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ '' ప్రజా నాట్యమండలి వేదిక నుంచి వచ్చిన బాబ్జీ తీసిన ఈ సినిమా గురించి విన్నప్పుడు ఇది సమాజానికి ఉపయోగపడే అద్భుతమైన సినిమా అని అర్థమయ్యింది . ఇలాంటి సినిమాలు ఇంకా ఎన్నో రావాలి. ఈ సందేశాత్మక చిత్రం ఘన విజయం సాధించాలి. బాబ్జి మంచి సినిమా తీయడం కోసం ఎంత టైం అయినా తీసుకొని ఆ సినిమా బాగా వచ్చే దాకా కష్టపడతారు. ఇప్పుడు ఆయన బిడ్డతో ఇంత మంచి సినిమా తీశారు. ఆయన నుంచి జనాలకి ఉపయోగపడేలా మంచి సందేశాత్మక చిత్రాలు మరిన్ని రావాలని కోరుకుంటూ, బాబ్జికి, నిర్మాత బెల్లి జనార్దన్ కి ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నాను'' అని అన్నారు. అజయ్ ఘోష్ మాట్లాడుతూ .""" నాకు ఈ చిన్న గుర్తింపు రావడానికి కారణం కమ్యూనిస్ట్ పార్టీ %ొ%నేను కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుడిని కాకపోయినా నా కుటుంబం అంతా కూడా కమ్యూనిజంకే సపోర్ట్ చేసింది. ఇప్పుడు ఈ సినిమా చెయ్యడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా లో నేను చాలా గొప్ప పాత్రను పోషించాను %ొ%. ఇలాంటి సినిమాలు మరిన్ని రావాలి. ఈ సినిమా విడుదల తరువాత మా దర్శకుడు బాబ్జీ సక్సెస్ ఫుల్ దర్శకుడిగా సినీ పరిశ్రమలో తనదైన సంతకం చేసేస్తారు . నాకు అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ బాబ్జీ కి, ప్రొడ్యూసర్ జనార్దన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను." అని అన్నారు ! ఈ పాటల పండగ లో విశిష్ట అతిథులుగా హాజరయిన వివిధ వామపక్ష పార్టీల నేతలు శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు , యంఎల్ సి సత్యం , సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ లు మాట్లాడుతూ " వామపక్షాల ఐక్యతను చాటేలా యీ సినిమా ఆడియో ఫంక్షన్ కు మేము హాజరయ్యాము. ఒక గొప్ప సామాజిక లక్ష్యంతో మా ప్రజా నాట్యమండలి బాబ్జీ రూపొందించిన ఈ సినిమాను జనం లోకి తీసుకెళ్లి దీనిని విజయవంతం చేయాలని , తద్వారా రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి చిత్రాలు మరిన్ని రావడానికి రెండు రాష్ట్రాలలోని మా పార్టీల , ప్రజా సంఘాల సభ్యులు , అభిమానులు కృషి చేయాలని మేము ఈ వేదిక నుంచి సంయుక్తం గా పిలుపు ఇస్తున్నామని """ ప్రకటించారు.






## అలరిస్తున్న 'ఎలుగుబంటి అడ్వెంచర్'

'పాడింగ్టన్ ఇన్ పెరూ' చిత్రంలో ఎలుగుబంటి చేసిన అడ్వెంచర్ ప్రేక్షకులను అలరిస్తుంది. 2025 ఏప్రిల్ 18న భారతదేశంలో విడుదల కానున్న ఈ చిత్రం సమ్మర్ లో పిల్లలకు ఆహ్లాదకరమైన చిత్రంగా నిలవనుంది. తాజాగా విడుదలైన పాడింగ్టన్ ఇన్ పెరూ ట్రైలర్‌ను చూడండి. 'పాడింగ్టన్ ఇన్ పెరూ' తాజా ట్రైలర్‌లో అందరికీ ఇష్టమైన ఎలుగుబంటి పెరూ అడవుల గుండా తన గొప్ప సాహసయాత్రకు బయలుదేరినట్లు కనిపిస్తుంది. ఈ ప్రసిద్ధ కుటుంబ వినోదం యొక్క మూడవ భాగం సాహసం మరియు రహస్యాలతో నిండి ఉంది. ప్రేమగల ఎలుగుబంటి అత్త లూసీ మరియు ఎల్ డొరాడోలను వెతుకుతూ ప్రమాదకరమైన అడవులు, అస్థిర నదులు మరియు పురాతన శిథిలాల గుండా ప్రయాణిస్తుంది.

పాడింగ్టన్ ఇన్ పెరూ యొక్క తాజా ట్రైలర్ ఇక్కడ ఉందిపాడింగ్టన్ ఇన్ పెరూను డౌగల్ విల్సన్ దర్శకత్వం వహించారు. మార్క్ బర్టన్, జాన్ ఫోస్టర్ మరియు జేమ్స్ లామోంట్ రాశారు. ఈ చిత్రంలో హ్యూ బోన్నెవిల్లే, ఎమిలీ మోర్టిమర్, జూలీ వాల్టర్స్, జిమ్ బ్రాడ్‌బెంట్, ఇమెల్డా స్టాంటన్ మరియు కార్లా టౌస్ నటించగా, ఒలివియా కోల్మన్ మరియు ఆంటోనియో బాండెరాస్ మరియు బెన్ విన్షా పాడింగ్టన్ గాత్రదానం చేశారు. సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా 2025 జనవరి 17న భారతీయ సినిమా థియేటర్లలో పాడింగ్టన్ ఇన్ పెరూను ప్రత్యేకంగా విడుదల చేస్తుంది.

# మరణాన్ని మట్టికరిపించిన మహోదయం!!



శుభశుక్రవారపు మరుసటి ఆదివారం ఇంకా తెల్లారక ముందే. జెరూసలేం డేట్ లైన్ తో మగ్దలేనే మరియ అనే శిష్యురాలు యేసుక్రీస్తు సజీవుడయ్యాడంటూ ఆయన పునరుత్థాన శుభవార్తను ప్రపంచానికి 'అతిపెద్ద బ్రేకింగ్ న్యూస్' గా ప్రకటించింది. ఈ శుభవార్త ప్రబలి, యేసు మరణంతో విషాదంలో ఉన్న ఆయన అనుచరుల్లో పుట్టెడు ఆనందాన్ని నింపింది. కానీ యేసును చంపి తామేదో గొప్ప విజయం సాధించామని విర్రవీగుతున్న ఆయన శత్రువుల గుండెల్లో మాత్రం అది రైళ్లు పరుగెత్తించి 'నష్టనివారణ' చర్యలకు వారిని పురికొల్పింది.

యేసు సిలువలో అసలు చనిపోనే లేదని, కేవలం మూర్ఛపోయిన యేసు స్పృహలోకొచ్చి నడుస్తూ ఎక్కడికో వెళ్లిపోయాడని కొందరు, అసలు యేసు అనే వ్యక్తే చరిత్రలోనే లేడని, ఆయన బోధలు, జీవితం, మరణం, పునరుత్థానం ఇదంతా కట్టుకథ అని మరికొందరు అబద్ధాలు ప్రచారం చేసినా, యేసు పునరుత్థానుడయ్యాడన్న 'సత్యం' వెయ్యింతల బలంతో అచిరకాలంలోనే ప్రబలి, ఆయన పునరుత్థానమే పునాదిగా 'క్రైస్తవం' భూదిగంతాలకు వ్యాపించింది. చనిపోయిన వ్యక్తి మళ్ళీ బతకడం మనుషులకు కొత్త, ఒక వింత కావచ్చు కానీ, జనన మరణాలకు అతీతుడైన దేవునికి కాదు కదా? మహోన్నతుడు, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు, విశ్వానికంతటికీ సృష్టికర్త అయిన దేవుడు యేసుక్రీస్తుగా, రక్షకుడుగా 'పుట్టి', 'మరణించి', 'పునరుత్థానుడై' ఉండకపోతే దేవుని సరిగ్గా, పూర్తిగా అర్థం చేసుకోవడం మనిషికి అసాధ్యమే. దేవుడేమిటో అర్థమయితేనే, ఆయన దృష్టిలో ఒక నలుసంత కూడా లేని మానవుణ్ణి దేవుడు ప్రేమించడమెంత గొప్ప విషయమో అర్థమవుతుంది. ఊరికే దేవుడూ, దేవుడూ అంటాం కానీ ఆ దేవుణ్ణి తెలుసుకునే స్థాయి మనిషిది కాదు. అందుకే మనిషిలో ఇంత మిడిసిపాటు, డాంబికం!! తన ప్రేమ మనిషికర్థమయ్యే రూపంలో, యేసుక్రీస్తుగా దేవుడు ఈ భూగ్రహాన్ని దర్శించేందుకు పుట్టి, చనిపోయి, పునరుత్థానుడై మానవాళిని తన కుమారులు, కుమార్తెలుగా స్వీకరించి వారికి తనదైన శాశ్వతత్వాన్నిచ్చేందుకు ఈ విశ్వంతో సంబంధమే లేని ఒక పరలోకరాజ్యాన్ని స్థాపించాలని సంకల్పించాడు. దేవుడు విశ్వాన్నంతా సృష్టించి, మనిషిని మాత్రం తన అద్భుతమైన స్వరూపంలో చేసి, అతన్ని ఈ విశ్వాన్ని ఏలే రాజుగా నియమించాడని బైబిల్ చెబుతోంది(ఆది 1:28). అలా ప్రేమ, క్షమాపణ వంటి దైవిక స్వభావ లక్షణాలతో వర్ధిల్లి విశ్వాన్ని మనిషి తన గుప్పిట్లో పెట్టుకోవాలని దేవుడాశిస్తే, దారితప్పి స్వార్థపరుడైన మనిషి ఈ విశ్వానికి సమాంతరంగా ఒక 'డబ్బు ప్రపంచాన్ని' నిర్మించుకొని క్రమంగా దానికి దాసుడయ్యాడు. ఒక రాజుగా విశ్వాన్ని ఏలాల్సిన మనిషి చివరికి కంటికి కనిపించని వైరస్ క్రిములకు కూడా గడగడలాడే ఇప్పటి దీనస్థితిని కొని తెచ్చుకున్నాడు. ప్రపంచమంతా ఎంతో కల్లోల భరితంగా ఉన్న ఇప్పటి పరిస్థితుల్లో, మానవాళి పట్ల దేవుని శాశ్వతమైన ప్రేమను, ఔన్నత్యాన్ని, ప్రణాళికలను గుర్తు చేసేదే యేసుపునరుత్థాన పర్వదినం... హేపీ ఈస్టర్... -

# నోరూరించే ఈస్టర్ డేట్స్ కేక్స్

ఈస్టర్ అంటే క్రైస్తవులు చేసుకునే పండుగ. గుడ్‌ఫ్రైడే రోజు ఏసుప్రభువుకు శిలువను వేసి సమాధిలో ఉంచిన రోజు గుడ్ ఫ్రైడేని చేస్తే.. మూడవరోజు ఆయన సమాధి నుంచి లేచిన రోజు ఈస్టర్ పండుగను చేస్తారు. వాళ్ళు రంగులు జల్లుకుని ఎంతో ఆనందంగా మిఠాలులు వండుకుని చికెన్, కేక్‌లు ఇలా రక రకాల వంటలు చేసుకుని ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. ఆయన మానవుల పాప పరిహారార్థం శిలువపై మరణించి తిరిగి లేచిన ఏసు ప్రభువు ఆగమనాన్ని సూచించే పండుగ ఈస్టర్. ఈ వేడుకను పురస్కరించుకొని కేకులు పంచుకోవటం అనేది వారి సంప్రదాయం. ఈస్టర్ వేడుకల్లో భాగంగా డేట్స్ కేక్ రుచిని మన హెరాల్డ్ స్పెషల్ వంటకంలో తెలుసుకుందాం...కావలసిన పదార్థములు: మైదాపిండి – 1 కప్పు, తాజా ఖర్జూరాలు – అరకప్పు, చక్కెర – ముప్పావు కప్పు (కావాలనుకుంటే ఇంకా తగ్గించుకోవచ్చు), పాలు – ముప్పావు కప్పు, నూనె – అరకప్పు, బేకింగ్ పౌడర్ – 1 చెంచా, దాల్చినచెక్క పొడి – అరచెంచా, లవంగాల పొడి – అరచెంచా, ఎండబెట్టి దంచిన అల్లం పొడి – చిటికెడు, తరిగిన జీడిపప్పు – 4 చెంచాలు

తయారుచేయు విధానం: ముందుగా ఖర్జూరాల్లోని గింజలు తీసేసి ముక్కలు చేసి మెత్తగా మిక్సీ పట్టాలి. ఇందులో కొద్దిగా నీళ్లు లేదా పాలు పోసి తిప్పి మరింత మెత్తగా అయ్యాక తీసి పక్కన బెట్టుకోవాలి. ఒక వెడల్పాటి గిన్నెలో మైదాపిండి, పాలు, చక్కెర, బేకింగ్ పౌడర్, దాల్చినచెక్క పొడి, లవంగాల పొడి, అల్లం పొడి వేసుకుని బాగా కలుపుకొని, అందులో ముందు సిద్ధం చేసుకొన్న ఖర్జూరం మిశ్రమాన్ని, తరిగిన జీడిపప్పు వేసి మరోమారు బాగా



కలపాలి. చివరగా తగినంత నూనె లేదా నెయ్యి వేసి బాగా కలిపాలి. తర్వాత కేక్ గిన్నె లోపలి భాగానికి కొద్దిగా వెన్న లేదా నూనె రాసి తయారైన మిశ్రమాన్ని అందులో పోసి ఓవెన్లో పెట్టి 350 డిగ్రీల ఫారన్‌హీట్ వద్ద అరగంట నుంచి 40 నిమిషాల పాటు ఉంచాలి. ఓవెన్ లేనివారు కేక్ గిన్నెలో పోసి స్టౌమీద పెట్టి కూడా చేసుకోవచ్చు. అయితే స్టౌ మీద చేసేవారు గిన్నెలో మిశ్రమం మీద కాస్త వెన్నను వేస్తే కేక్ పై భాగం మెత్తగా వస్తుంది. తయారైన కేకును ఖర్జూరపు ముక్కలు, డ్రై ఫ్రూట్స్ తో అలంకరించుకోవాలి. అంతే ఈస్టర్ డ్రై ఫ్రూట్ కేక్ రెడీ. ఇక దాన్ని చిన్న చిన్న స్లైసెస్‌గా కట్ చేసుకుని తింటే సూపర్బ్.

# అక్కడి స్కూళ్లకు ఆగస్టు వరకు సెలవులు!

కరోన దెబ్బకు ప్రపంచ దేశాలు అల్లాడుతున్న నేపథ్యంలో కొన్ని దేశాల్లో స్కూళ్లకు సెలవులను పొడగిస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలో అతిపెద్ద మహా నగరంగా ఉన్న న్యూయార్క్ లో విద్యార్థులకు ఆగస్టు వరకూ సెలవులుంటాయని నగర మేయర్ బిల్ డీ బ్లాసియో తెలిపారు. సెప్టెంబర్ లో మాత్రమే పబ్లిక్ స్కూళ్లు తిరిగి తెరచుకునే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

కరోనా మహమ్మారి ప్రభావం తగ్గని కారణంతోనే, విద్యా సంవత్సరం ముగిసేంత వరకూ స్కూళ్లు మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు.

ఈ నిర్ణయాన్ని తామేమీ అంత సులభంగా తీసుకోలేదని, పరిస్థితులను సమీక్షించి, సెలవులను పొడగించామన్నారు. మెట్రోపాలిటన్ రీజియన్ లోని అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపిన తరువాతనే విద్యార్థులు, ప్రజల ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశంతోనే నిర్ణయం తీసుకున్నామని మీడియాకు ఆయన



వెల్లడించారు. ఇదిలావుండగా, మేయర్ కు పాఠశాలలను మూసివేసే అధికారాలు లేవని న్యాయ నిపుణులు వ్యాఖ్యానించారు. మేయర్ తీసుకున్న నిర్ణయానికి గవర్నర్ ఆమోదముద్ర వేయాల్సి వుందని వెల్లడించారు. మేయర్ నిర్ణయాన్ని ఆయన తోసిపుచ్చే అధికారాన్ని కూడా కలిగివుంటారని న్యూయార్క్ యూనివర్శిటీ లా స్కూల్ ప్రొఫెసర్ రోడ్రిక్ హిల్స్ పేర్కొన్నారు.

# మనోళ్ల సరదా వీడియో

అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న కొంత మంది తెలుగు కుర్రాళ్లు కరోనాపై ఓ వీడియో రూపొందించారు. 'కేర్‌ఫుల్ కరోనా ఆగయా' పేరుతో తీసిన ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కరోనా సృష్టించిన వాతావరణం, వైరస్ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ తీసిన ఆ మ్యూజికల్ వీడియో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. అమెరికాలో కరోనా పరిస్థితులు, వ్యక్తిగత శుభ్రతకు సంబంధించిన అంశాలకు సరదాను జోడించి తమదైన శైలిలో వీడియో రూపొందించారు. హైదరాబాద్‌కు చెందిన ఈ టెకీలు న్యూజెర్సీ, న్యూయార్స్ నగరాల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. సిస్టమ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సాయి స్వరూప్ ఈ వీడియోకు దర్శకత్వం వహించారు. కల్యాణ్‌రెడ్డి ముంగి, మన్నెం అనిల్ రెడ్డి, వరుణ్‌రెడ్డి, సంపత్‌లు నటించారు. "గత నెల నేను ఇండియా ట్రిప్‌కు వచ్చాను. తిరిగి నేను అమెరికా చేరుకున్న నాలుగు రోజుల తరువాత లాక్‌డౌన్ ప్రకటించారు. అప్పుడే నాకు ఈ వీడియో రూపొందించాలనే ఆలోచన వచ్చింది" అని తన మనసులో మాటను పంచుకున్నారు సాయి స్వరూప్. కరోనా తీవ్రతను తెలియజేసే ఉద్దేశంతో రూపొందించిన ఈ వీడియో ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉంది.

# కరోనా వారియర్స్

కరోనా వైరస్‌ని అరికట్టడానికి లాక్డౌన్ టైమ్‌లో ఎలా ఉండాలి, ఆరోగ్యకార్యకర్తలను ఏ విధంగా చూడాలనే అంశాలను పాటలుగా కట్టి ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నారు ఈ కవలలు. జమ్మూలో ఇటీవలే పదవ తరగతి పూర్తి చేసిన సాయిబా గుప్త, సయేషా గుప్తలు తాము పాడిన పాటను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఈ పాట ద్వారా లాక్డౌన్ నిబంధనలకు కట్టుబడి ఉండాలని, సామాజిక దూరాన్ని కొనసాగించాలని ఈ కవలలు కోరుతున్నారు. 'ఇస్‌కో భారత్‌సే కైసే భగాయే .. జిందగీ ఓ హమ్‌కో కైసే బచాయే.. కరోనా సే డరోనా..' అంటూ కలిసి గానం చేసిన ఈ కవలలు ప్రస్తుత లాక్డౌన్ రోజులను తమలోని గాన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటున్నారు. జనంలో అవగాహన కలిగించడానికి ఇప్పటికే ఎంతోమంది రచయితలు, సంగీతకారులు తమ వంతు అవగాహన చేపడుతున్నారు. ఇదే కోవలోకి చేరుతున్న ఈ ఇద్దరు తోబుట్టువులు జమ్మూలోని ప్రెజెంటేషన్ కాన్వెంట్ స్కూల్లో ఇటీవల పదవతరగతి పూర్తి చేశారు. 'ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకున్నాక కరోనా వైరస్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి మా వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రజలు భయపడకూడదు. ప్రభుత్వంతో సహకరించాలి. వైరస్ వ్యాప్తిని నివారించడానికి ఆరోగ్య అధికారులు సూచించిన విధంగా అవసరమైన అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి' అని ఈ ఇద్దరమ్మాయిలు చెబుతున్నారు. ఎటువంటి కారణం లేకుండా తమ ఇళ్ల నుండి బయల్దేరిన వారు తమ ప్రాణాలను మాత్రమే కాకుండా,




తమ కుటుంబంలోని వారి ప్రాణాలనూ ప్రమాదంలోకి నెడుతున్నారు' అంటోంది సయేషా. ఈ ఇద్దరు అమ్మాయిల గానానికి ముచ్చటపడిన వారి తల్లిదండ్రులు, ఇద్దరు డాక్టర్ల అంగీకారంతో మరొక పాటను కూడా కంపోజ్ చేశారు. ఇటీవల ఆరోగ్య కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై సాయిబా, సయేషాలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. 'వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు దేశానికి గొప్ప సేవ చేస్తున్నారు. వారిపై దాడులు జరుగుతుండటం చాలా బాధగానూ, భయానకంగానూ ఉంది' అంటున్నారు ఈ కవల సోదరీమణులు.

# పార్టీల ఆహార పోట్లాట!

లాక్‌డౌన్ నేపథ్యంలో దేశంలో కొన్నిచోట్ల దాతలు ఉచితంగా పంచే ఆహార పొట్లాల కోసం ప్రజలు పోట్లాడుకుంటున్నారు. కానీ ఉత్తరాఖండ్‌లో మాత్రం ఆహార పొట్లాలు పంచేందుకు బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు పోటాపోటీగా పనిచేస్తున్నారు. అక్కడ కార్యకర్తల్లో తమ నేతలపై అభిమానమూ కరోనా కేసుల్లా అంతకంతకూ పెరుగుతోంది. అయితే ఆ అభిమానంతో సామాన్య ప్రజలకు మంచే జరుగుతోంది. రాజకీయ పార్టీల కార్యకర్తలు కూడా వంటావార్పు చేసి నిరాశ్రయులకు, కూలీలకు పేద ప్రజలకు అన్నదానం చేస్తున్నారు. బీజేపీ కార్యకర్తలు 'మోదీ కిచెన్' పేరుతో, కాంగ్రెస్ కార్యకర్తలు 'సోనియా కిచెన్' పేరుతో పోటాపోటీగా పేద ప్రజలకు ఆహారపొట్లాలు పంచుతున్నారు. మార్చి 31న ముస్సోరీలోని కుల్డీ పార్కింగ్ ఏరియాలో 'మోదీ కిచెన్' ప్రారంభమైంది. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే గణేశ్ జోషీ దీన్ని ప్రారంభించారు. త్వరలో ఇలాంటివే మరో మూడు 'మోదీ కిచెన్లు' ఏర్పాటు చేయబోతున్నారట! కాంగ్రెస్ ఆలస్యంగానే అయినా



'సోనియా కిచెన్' పేరుతో ఆహార పొట్లాల పంపిణీకి దిగింది. అవసరమైనవారు తమను సంప్రతించేందుకు ఫోన్ నెంబర్ కూడా ఏర్పాటు చేశారు. లాక్‌డౌన్ నేపథ్యంలో తమకు అందింది తింటూ, 'ఇదో కొత్త రకం ఆహార పోట్లాట' అనుకుంటున్నారు జనం.

# మాస్కుల తయారీకి మహిళా సంఘాలు!



కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. నిత్యావసర సరుకులకు బయటకు వెళ్లినప్పుడు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్‌యార్డ్‌కు తరలిస్తున్న శానిటేషన్ వర్కర్ల రక్షణకు జోనల్‌కమిషనర్‌ల ద్వారా మాస్కులను అందించారు. అయితే వారికి ఉచితంగా రెగ్యులర్‌గా అనువుగా క్లాత్ మాస్కులను అందించించాలని జీహెచ్ఎంసి నిర్ణయించింది.

అందులో భాగంగగా అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యూడీసీ) విభాగంలో కుట్టు శిక్షణ పొందిన 200 మంది మహిళా సంఘాలకు మాస్కుల తయారీ బాధ్యతలను అప్పగించారు. భౌతిక దూరాన్ని పాటిస్తూ నలుగురు చొప్పున విడిపోయి మాస్కులుతయారుచేస్తున్నారు. ఈ నెల 8 నుంచి ఇప్పటివరకు 20 వేల మాస్కులు తయారుచేశారు. మరో రెండ్రోజుల్లో 60 వేల మాస్కుల లక్ష్యాన్ని అందుకుంటామని స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సమయ పాలన ఉంటేనే..



అందరూ ఇంట్లోనే వున్నా క్షణం తీరిక లేదనుకుండా గడుపుతు న్నారా.. హడావుడిగా టెన్షన్‌పడుతూ పనులు చేసుకుంటున్నారా.. అయితే సమయపాలన చాలా అవసరమని గుర్తించండి. దానికోసం తప్పకుండా కొన్ని టిప్స్ పాటించాల్సిందే. చాటింగ్‌లకు చెక్ పెట్టండి. ఎస్సెమ్మెస్ ఇవ్వడం కంటే ఫోన్ చేయడమే మంచిది. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండండి. సామాజిక మాధ్యమాలతో గడుపుతున్నప్పుడు మనకు తెలియకుండానే గంటల సమయం వృథా అవుతుంది. కొన్నిసార్లు వాటిల్లో పడి ముఖ్యమైన పనుల్ని కూడా మర్చిపోతుంటాం. అందుకే ఓ పని చేయండి. రోజులో మూడుసార్లు అదీ ఐదు నిమిషాల చొప్పున మాత్రమే సామాజిక మాధ్యమాలను చూడాలనే నియమాన్ని పెట్టుకుని చూడండి. పనుల్ని పంచుకోండి. పనుల్ని పంచుకుని చేయడం అలవాటు చేసుకోండి. తద్వారా ఒత్తిడి కూడా తగ్గుతుంది.

మర్నాడు చేయాల్సిన పనుల్ని కొన్ని ముందురోజే పూర్తయ్యేలా చూసుకోవాలి. ముఖ్యంగా మర్నాడు చేయాల్సిన వంటకు అవసరమైన పదార్థాలూ వీలైనంతవరకూ సిద్ధంగా పెట్టుకుంటే ఎంతో సమయం కలిసొస్తుంది. పిల్లలకు హౌమ్ వర్క్ కోసం రెండు గంటల టైమ్ కేటాయించండి. వారికి టైమ్‌కి తినిపించి.. నిద్రపుచ్చేలా చేయాలి. టెన్షన్ లేకుండా పనులైపోవాలంటే.. సమయపాలన అవసరమని.. తద్వారా ఒత్తిడి దూరమవుతుందని.. ఒత్తిడి దూరమైతే అనారోగ్య సమస్యలు, గుండెపోటు వంటి వ్యాధులు దూరమవుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

# డయాబెటిక్ రోగులు వీటిని మరచిపోకూడదు



నవల కరోనావైరస్ సంక్రమణ మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాలానుగుణంగా ఫ్లూ కంటే తీవ్రంగా ఉంటుంది. డయాబెటిస్ మరియు కొన్ని పరిస్థితులతో బాధపడుతున్న వ్యక్తులు అూఎఆ-19 నుండి మరింత తీవ్రమైన లక్షణాలను అభివృద్ధి చేసే ప్రమాదం ఉంది. మహమ్మారి సమయంలో ఆరోగ్యంగా ఉండటానికి డయాబెటిస్ అనుసరించాల్సిన కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. డయాబెటిస్ ఇప్పుడు ఏ వయసువారినైనా ప్రభావితం చేసే ఒక సాధారణ వ్యాధిగా మారింది. ఈ పరిస్థితి అధిక రక్తంలో చక్కెరను కలిగిస్తుంది మరియు శరీరానికి ఇన్సులిన్ ఉత్పత్తి చేయడం కష్టతరం చేస్తుంది. డయాబెటిస్ సకాలంలో చికిత్స చేయకపోతే ఒకరి మూత్రపిండాలు, కళ్ళు మరియు ఇతర అవయవాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం, లాక్డౌన్ దశలో దయాబెటిస్ కోసం కరోనావైరస్ చాలా ఉంది. ఎందుకంటే ఏ పరిస్థితిలోనైనా నివసించేవారికి ఈ వైరస్ సులభంగా సోకుతుంది, నిపుణులు అంటున్నారు. ఈ మహమ్మారి సమయంలో డయాబెటిస్ ఉన్నవారు వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కఠినమైన మరియు సామాజిక దూరాన్ని కొనసాగించడం మొదటి మరియు అతి ముఖ్యమైన ముందు జాగ్రత్త. డయాబెటిస్ ఉన్నవారు రోగనిరోధక శక్తి కలిగి ఉండటం కూడా చాలా అవసరం. డయాబెటిస్ వంటి పరిస్థితిలో, నిరంతరం శ్రద్ధ అవసరం. ప్రస్తుత దృష్టాంతంలో, దయాబెటిక్ రోగులు వారి రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడానికి మరియు లాక్డౌన్ సమయంలో వారి ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి చేయవలసిన కొన్ని విషయాలు ఇవి. దయాబెటిక్ రోగులకు అతిపెద్ద సవాళ్లలో ఒకటి ఖచ్చితమైన చక్కెర స్థాయి పరీక్ష. ఈ లాక్డౌన్ దశలో వాటిని సరిగ్గా తనిఖీ చేయడం మర్చిపోవద్దు. రక్తంలో చక్కెర స్థాయిలను భోజనానికి ముందు మరియు తరువాత తనిఖీ చేయాలి. మీ రక్తంలో చక్కెర స్థాయిని భోజనానికి ముందు 110 ఎఐ / టఒ వద్ద మరియు భోజనం తర్వాత 160 ఎఐ / టఒ వద్ద ఉంచడం చాలా ముఖ్యం. రెండు విలువలలో 10-20% పెరుగుదల దయాబెటిక్ రోగులకు అనుమతించబడుతుంది. ఇటువంటి ఖచ్చితత్వం శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థకు ప్రయోజనం చేకూరుస్తుంది మరియు ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. మెడికల్ స్టోర్స్ పూర్తి లాక్డౌన్ నుండి మినహాయించినప్పటికీ, మీ డయాబెటిస్‌ను నియంత్రించడానికి అవసరమైన అన్ని మందులు మరియు నిత్యావసరాల నిల్వ ఉంచడం మంచిది. ఇన్సులిన్ తీసుకునే వ్యక్తులు ఇన్సులిన్ ఉంచడానికి ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. అన్ని అవసరమైన దయాబెటిస్ మందులు, ఇన్సులిన్, ఇన్సులిన్ కోసం ప్రత్యేక సంచులు మరియు రక్తపోటు వంటి ఇతర సమస్యలను గుర్తుంచుకోండి. ఏ వ్యక్తి అయినా రోజుకు కొంత వ్యాయామం చేయడం ఆరోగ్యానికి చాలా అవసరం. కానీ ఏదైనా పరిస్థితి ఉన్నవారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. డయాబెటిస్ ఉన్న రోగులు లాక్డౌన్ సమయంలో వ్యాయామం చేయకూడదు. మీ బిజీ జీవితం నుండి విరామం తీసుకోవలసిన సమయం ఇప్పుడు. క్రొత్త అలవాటును ప్రారంభించడానికి ఇది మంచి సమయం.

# అనసూయ ఆశలకు...రమ్యకృష్ణ గండి కొట్టిందిగా...

అనసూయ ఆశలకు రమ్యకృష్ణ గండికొట్టింది. ఈ అందాల భామకు నటన పరంగా ప్రూవ్ చేసుకునేందుకు ఓ మంచి పాత్ర వచ్చినంటే వచ్చి...చివరికీ సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ ఒడిలోకి చేరింది. దీంతో ఈ హాట్ యాంకర్ కాస్త నిరాశ చెందుతోందంట. తమ అభిమాన నటిని ఓ డిఫరెంట్ యాక్టింగ్ క్యారెక్టర్‌లో చూద్దామనుకున్న ఆమె అభిమానులు కూడా ఏంటీ ఇలా జరిగింది మేడమ్‌కు కూడా తెగ బాధపడిపోతున్నారంట. భీష్మ లాంటీ సూపర్ హిట్ తర్వా త హీరో నితిన్ ఓ హిందీ సినిమా తెలుగు రీమేక్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. హిందీలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా సూపర్ సక్సెస్ అయిన 'అంధాధున్' ను నితిన్ తెలుగు రీమేక్‌లో నటిస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా పూజా కార్యక్రమాలను ఇటీవలే జరుపుకుంది. ఈ చిత్రాన్ని యంగ్ అండ్ డైనమిక్ మేర్లపాక గాంధీ డైరెక్ట్ చేస్తున్నాడు. శ్రేష్ఠ్ మూవీస్ పతాకంపై నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నాడు. ఈ సినిమాలో ప్రతినాయిక పాత్రకు ముందు హిందీలో నటించిన టబునే తీసుకోవాలని భావించారట. పారితోషికం విషయంలోనో..మరెందుకనో మొత్తానికి టబును సంప్రదించలేదని సమాచారం. ఇక ఆ పాత్రకోసం వెతుకుతున్న వారికి అనసూయ రంగమ్మత్త మెదళ్లలో తట్టిందంట. నెగిటివ్ అండ్ బోల్డ్‌గా కనిపించేందుకు అనసూయ సరిగ్గా సరిపోతుందని డైరెక్టర్ గాంధీ కూడా భావించాడట. అయితే అంతటి వెయిట్ ఉన్న పాత్ర కూడా అనసూయ కూడా వెంటనే ఒకే చెప్పేసిందంట. ఈ



విషయం బయటకు రావడంతో ఆమె అభిమానులు కూడా అదిరిపోయే పాత్రలో అభిమాన యాంకర్ కనిపించనుందని చాలా సంతోషించారు. అయితే తాజాగా తెలుస్తున్న సమాచారం ప్రకారం ఆ పాత్రకు రమ్యకృష్ణను తీసుకోవాలని అనుకుంటున్నారట దర్శకనిర్మాతలు. ఇలా ఒక్కసారిగా చిత్రబృందం ప్లేటు ఫిరాయించేదేంటి అంటూ అనసూయ బుంగమూతి పెట్టుకుందంట. అనసూయకు మంచి పాత్ర పోయిందని ఆమె అభిమానులు నిరాశ చెందుతున్నారట. ఇక ఈ సినిమాతో పాటు మరో సినిమాలోను నటిస్తున్నాడు నితిన్. రంగ్ దే అనే పేరుతో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా చేస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే విడుదలై మంచి ఆదరణ పొందింది.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.